


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 3 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## కెసిఆర్‌ను కాపాడేందుకే విచారణ పేరిట కాలయాపన

**- కమీషన్‌పై నమ్మకంలేని కాంగ్రెస్ ప్రభుత్వం - మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ ధ్వజం**




**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** కోట్లాది రూపాయల ప్రజాదనం దుర్వినియోగంతో నిర్మాణం పూర్తిచేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతికి కారణమైన దోషులెవరో వెంటనే తెల్చాలని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన విచారణ కమీషన్‌పైనే ఆ ప్రభుత్వానికి నమ్మకం లేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. మంగళవారం జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డికె అరుణ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కాపాడెందుకు ప్రభుత్వం విచారణల పేరిట కాలయాపణ చేస్తున్నారు అని మండిపడ్డారు. వేల కోట్ల రూపాయలు విచ్చల విడిగా ఖర్చుచేసి ప్రాజెక్టు క్రుంగిపోవడానికి కారణమైన దోషులను గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం విషయంలో అంతన్నారు. ఇంతన్నారు.. చేతగాక.. సిబిఐ ఎంక్వయిరీ అంటున్నారు, కాళేశ్వరం అవినీతిని బయటకు తీయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అందుకే విచారణ కమిటీ రిపోర్టులు, నివేదికలు అంటూ తాత్సరం చేస్తున్నారు. కాళేశ్వరం విషయంలో మేము ముందే సిబిఐ ఎంక్వయిరీ అంటే ఉలకలేదు, పలకలేదు. ఇప్పుడు కమిషన్, విచారణ అంటూ అర్ధరాత్రి వరకు సభ పెట్టి 20 నెలల తర్వాత సిబిఐ ఎంక్వయిరీ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం విచారణ కమిటీ నియమించిందని, ఆ కమిటీ నివేదికలో ఏం తెల్చారు ఎవరిని దోషులుగా చూపారో ఎందుకీ బయట పెట్టలేదు. అంటే మీరు వేసిన కమిటీ మీద మీకు నమ్మకం లేదా..? ఉంటే ఆ కమిటీ సూచనల ప్రకారం నిందితులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్‌యస్ పార్టీల తీరు దొందు దొందే అని విమర్శించారు. కాళేశ్వరం విషయంలో మాజీ ముఖ్యమంత్రి సిఎం కుమార్తె కవిత చేసిన కామెంట్స్‌పై అరుణ ప్రస్తావించారు. అవినీతి జరిగిందని స్వయంగా కవితనే ఒప్పుకుంటుంది. కానీ.. కెసిఆర్ కు సంబంధం లేదంట.. ఇదెక్కడి చోద్యం అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు ఏలింది వాళ్ళ కుటుంబమే కదా, బిఆర్‌యస్‌లో ఉన్న కెసిఆర్ ఫ్యామిలీ మొత్తానికి కాళేశ్వరం అవినీతిలో సంబంధం ఉన్నది, ఇది ఎవ్వరు కాదనలేని నిజం అని ఎంపి డికె అరుణ ఆరోపించారు. మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు పడాకుల బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**- భూభారతిలో దరఖాస్తులు పెండింగ్లో ఉండడం పట్ల కలెక్టర్ అసహనం**

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**లింగాల, మేజర్ న్యూస్ :** భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన చేసి ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవిన్యూ అధికారులు దరఖాస్తులను పెండింగ్లో లేకుండా చర్యలు వేగవంతంగా చేపట్టాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం లింగాల తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సదస్సులో వచ్చిన భూ భారతి దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో మొత్తం 652 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 82 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయని, మిగతా దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కాలేదో అందుకు గల వివరాలను తాహసిల్దార్ తో అడిగి తెలుసుకున్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచినందుకు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా ప్రతి సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారంలో అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

## వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటు

**- ఆసుపత్రి వెనక భాగంలో దివ్యాంగులకు సదరం ధృవీకరణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు**

**- డయాలసిస్ కేంద్రాన్ని క్రిటికల్ కేర్ యూనిట్ భవనానికి తరలించేందుకు చర్యలు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో డ్రైనేజ్ పైప్ లైన్లు మార్చడము సిసి రోడ్లు వేయడం వంటి పనులు త్వరగా పూర్తిచేయాలని వైద్య విభాగం ఎ. ఈ ను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి మొత్తాన్ని కలియతిరిగిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రతతో పాటు దివ్యాంగులకు సదరం క్యాంపు ఏర్పాటుకు అవసరమైన గదులను అన్వేషించారు. ఆసుపత్రి వెనక భాగంలో సదరం క్యాంపు ఏర్పాటుకు గదులు సిద్ధం చేయాలని అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం

మిగతా 2లో

## యూరియా కోసం..

## "రైతుల కష్టాలు"



- ఉదయం నుంచి బారులు తీరిన రైతులు
- చెప్పులను క్యూలైన్‌లో పెట్టి పడిగాపులు
- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన కర్షకులు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ చెప్పులను సైతం క్యూలైన్‌లో పెట్టి పడిగాపులు కాస్తున్నారు. ప్రస్తుతం యురియా అందక ఇబ్బందులు తలెత్తడంతో కర్షకులు కన్నెర్ర చేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కే.టి.దొడ్డి, ధరూర్, మల్దకల్, గద్వాల గట్టు మండలాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల వద్ద క్యూ లైన్ లో నిలిచి నిరీక్షణ చెందుతున్నారు. మరోవైపు ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఎక్కువ మొత్తంలో యూరియాను అందుబాటులోకి ఉంచాల్సి ఉండగా అరకొర సరఫరాతో కాలయాపన వలన రైతులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని పెట్టిన పెట్టుబడులు కూడా అందలేని పరిస్థితిలో ఉండడంతో రైతులు దిగులు చెందుతున్నారు. యూరియా ఎక్కువ మొత్తంలో సరఫరా లేకపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల్లో నిరీక్షణ చెందాల్సిన దుస్థితి ఏర్పడిందని జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. యూరియా కోసం రైతుల

మిగతా 2లో

**అవసరాల మేరకు యూరియా పంపిణీ చేస్తున్నాం..**



గద్వాల జిల్లాలోని రైతులకు సరిపడ యూరియాను అన్ని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల్లో అందుబాటులో ఉంచి పంపిణీ చేస్తున్నాం. గత నెలలో పది వేల మెట్రిక్ టన్నుల యూరియాను వాడాల్సి ఉండగా పదహారు వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశాం. ఎనిమిది వందల టన్నుల వరకు యూరియాను వాడటం కోసం రైతులకు వారం రోజుల వరకు అందుబాటులో ఉంచాం. అన్ని మండలాల్లో రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తాం.

**– సక్రియ నాయక్. జిల్లా వ్యవసాయ అధికారి గద్వాల**

## భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవిన్యూ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త ఆర్. ఓ. ఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. తాహసిల్దార్ కార్యాలయానికి సమస్యల పరిష్కారానికై వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పండు నాయక్,డిటి కృష్ణాజి,ఆర్ ఐ అనిల్, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం పనిచేస్తున్న డయాలసిస్ సెంటరును మాతా శిశు ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ కు మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేటరాక్ట్ సర్జరీలు ఎన్ని నిర్వహించారు అని వివరాలు అడిగారు. కంటి వైద్య ప్రొఫెసర్ డా. శ్రీధర్ వివరిస్తూ ఫిబ్రవరి, 2025 నుండి ఇప్పటి వరకు 103 మేజర్ శాస్త్ర చికిత్సలు, 113 మైనర్ సర్జరీలు నిర్వహించినట్లు వివర్శించారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో కేటరాక్ట్ సమస్యతో బాధపడుచున్న వారందరికీ శస్త్రచికిత్సలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో 19,700 మంది మధుమేహం వ్యాధితో బాధపడుచున్న వారిని గుర్తించడం జరిగిందని, మధుమేహం ఉన్న వారు కంటి సమస్యలు ఎదుర్కొంటారు కాబట్టి వారందరికీ ఇళ్ల వద్దనే రేటినోపతి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. డెంగ్యూ జ్వరాలను ఆదిలోనే గుర్తించి సరైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. జ్వరం లక్షణాలతో వచ్చే వారందరికీ రక్త పరీక్షలు నిర్వహించి డెంగ్యూ లేదా వైరల్ జ్వరాల ఎలాంటి జ్వరం ఉందో గుర్తించి అవసరమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన రక్త పరీక్షల రిజిస్టరును కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రంగా రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఇతర ప్రొఫెసర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నా

## "రైతుల కష్టాలు"

(మొదటిపేజీ తరువాయి)

నిరసన. ప్రస్తుతం పంటల ఎదుగుదలకు అవసరమైన యూరియాను అందజేయాలని జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ఆందోళనకు దిగారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు ప్రతిరోజు క్యూలైన్‌లో నిలబడిపడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గద్వాలజిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ సర్కిల్ నందు రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.



***రైతులకు యూరియా గోస తీర్చాలి..*** వరిపంట 40 రోజుల దశలో ఉంది. ప్రస్తుతం యూరియా వాడకం అవసరం. వ్యవసాయ పనులను వదులుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద క్యూ లైన్ లో వేచి ఉన్నా యూరియా దొరకడం లేదు. రైతులకు వెంటనే యూరియా కొరత లేకుండా చూడాలి.

*- బి.రాముడు రైతు. ధరూర్ మండలం*



***యూరియా కొరత తీర్చాలి..*** వరినాటు వ్యవసాయ పనుల వాడకానికి యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఇబ్బందులపై అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలి.

*- బలిజ రాజు రైతు. మల్దకల్ మండలం.*

## స్థానిక ఎన్నికల్లో యువత ముందుండాలి కొక్కు గౌతమ్

ఊట్కూర్ మేజర్ న్యూస్ : రానున్న స్థానిక ఎన్నికల్లో యువత చురుకుగా పాల్గొని ప్రజాసేవలో ముందుండాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఊట్కూర్ నాయకుడు కొక్కు గౌతమ్ మంగళవారం పిలుపునిచ్చారు. ఉద్యోగాలు లేవని నిరుత్సాహానికి గురి కాకుండా యువత ఓటు శక్తితో రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. వార్డు సభ్యుడు నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, జడ్పీ చైర్మన్ వరకు %-% గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్నో అవకాశాలను భారత రాజ్యాంగం కల్పించిందని గౌతమ్ గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమాన అధికారం చేరేలా పరిపాలన సాగించాల్సిన బాధ్యత యువతదేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఊట్కూర్ మండలంలోని అన్ని గ్రామాల అభ్యర్థులను బీఎస్పీ త్వరలో ప్రకటిస్తుందని ఆయన వెల్లడించారు.

# యూరియా అందించడంలో పూర్తిగా విఫలం

**- ప్రభుత్వ వైఫల్యాలనుంచి దృష్టి మరల్చేందుకే కెసిఆర్‌పై సి.బి.ఐకేసు**

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి తీవ్రస్థాయిలో ధ్వజం**



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలనుంచి దృష్టి మరల్చేందుకే సిబిఐ కేసు పెట్టారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, స్థానిక మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిలు తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్‌చౌరస్తా వరకు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, మర్రి జనార్దన్ రెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై కార్యకర్తలు బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసమని ఇలాంటి అసమర్థ పాలనలో కాళేశ్వరం పైన కుట్ర చేస్తుందని ఆరోపించారు. 141 టిఎంసిల నిల్వ ఉండే అతిపెద్ద ప్రాజెక్టు అయినా ఒక బ్యారేజీ లోని మూడు పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్టుగా కాంగ్రెస్ నేతలు హంగామా చేస్తున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించినందుకా, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు ఇచ్చినందుకా కేసిఆర్ మీద సిబిఐ కేసు పెడుతున్నారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. తన గురువైన చంద్రబాబు మెప్పుకోసం కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకు తీసుకెళ్లేలా కుట్ర జరుగుతుందని ఆరోపించారు. కాళేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ప్రాజెక్టును ఎండబెట్టడమేనని ఆరోపించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ సిబిఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటకం అని విమర్శించారు. కాళేశ్వరం మొత్తం ఖర్చు 94 కోట్లు అయితే లక్ష కోట్ల అవినీతి ఎట్ల జరుగుతుందని ఇలా మాట్లాడేందుకు సిగ్గుండాలని అన్నారు. శాసనసభలో బిఆర్ఎస్ నాయకులు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు కూడా సరిగ్గా సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి సీబీఐకి అప్పజెప్పారని విమర్శించారు. కాళేశ్వరంపై నియమించిన ఘోష్ కమిషన్ కాదని అది పీసీసీ కమిషన్ అని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పై కూడా విమర్శలు గుప్పించారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ కు ఓటు వేసిన వారే మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో మార్పు చేస్తామంటూ ప్రచారం చేసిన నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు తెచ్చారని తెలంగాణ ఆవిర్భవించక ముందు ఏ విధమైన సమస్యలు ఉండేవో నేడు అవే సమస్యలు పునారావృత్తమైనావని విమర్శించారు. యూరియా కొరత, 24 గంటలకు కరెంటు కట్, రైతు బీమా రైతు బంధు దళిత బంధు తదితర పథకాలను పూర్తిగా రద్దు చేశారని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు చెప్పినట్లుగానే మళ్లీ జనరేటర్లు వస్తున్నాయని, రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందని, వ్యాపారాలు పూర్తిగా తగ్గిపోయి ఆర్థికంగా అందరూ నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా రెండేళ్లు భరిద్దామని ఆ తర్వాత ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పి మళ్ళీ కేసీఆర్ను సీఎం చేయడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వము కాలేశ్వరం పై కారు కూతలు కూస్తే పుట్టగతులు ఉండవు

**- సీఎం రేవంత్ రెడ్డి పటాన్ని చించివేసి నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**



ఐజ మేజర్ న్యూస్ : అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని చించి వేసి నిరసన తెలిపి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్షల ఎకరాలకు జీవధారం 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్ లు, 203 కిలోమీటర్ల సొరంగలు, 1531 గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసిల స్టోరీజి కేపాసిటి, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్టు, 240 టీఎంసీల నీటి వినియోగం. దేశంలోనే నంబర్ వన్ స్థానం లో రైతులను నిలిపిన ఏకైక నాయకుడు కేసీఆర్ సమైక్య పాలనలో రాష్ట్రం ఒక కరువు ప్రాంతంగా ఉండేది , అలాంటిది అపర భగీరథుడు గౌరవ కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రములో మెట్ట భూముల్లో పచ్చని మాగాని, సిరుల పంటలకు చిరునామా గా మార్చిన ఘనత కేసీఆర్ ది కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పాలనను ఆపేసి, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగదు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరదాయనని తెలంగాణ ప్రజల రైతాంగానికి అన్నపూర్ణగా నిలిచిందన్నారు. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ దురుద్దేశంతోనే కెసిఆర్ పేరును అప్రతిష్టపాలు చేసే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. కేవలం రెండు పిల్లల్లో మాత్రమే పగుళ్లు వచ్చాయని వాటిని మరమ్మతులు చేపట్టకుండా ఒకసారి విజిలెన్స్ కమిషన్ ఇంకోసారి ఎన్డిఎస్ఏ అని, ఘోష కమిటీలని అనేక కమిటీల కమిషన్ల పేరుతో విచారణకు ఆదేశించి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాళేశ్వరం ప్రాజెక్టును అపవిత్రం చేసిన దద్దమ్మ రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు. రాబోవు రోజుల్లో కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని. వచ్చిన వెంటనే ప్రాజెక్టును మరమ్మతులు చేసి తెలంగాణ రైతన్న లకు నీళ్లను అందిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలను ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తులసి గౌడ్, పులికల్ రామకృష్ణ, చిన్న, భీమనన్న, రాజు, పోగుల హనుమంతు, రామాంజనేయులు, సాయన్న,వినోద్, వడ్డే ఆంజనేయులు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో జనసేన పార్టీమక్తల్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ నిజాయితీ దేశనిర్మాణం లో సనాతన ధర్మం కోసం సమాజం కోసం పాటు పడే ఒక గొప్ప నాయకుడు అలాంటినాయకుడి అడుగుజాడలో మనమందరం నడవాలని పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో దేశానికి సేవ చేసే శక్తి ఇవ్వాలని మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అధ్వర్యంలో ముందుగా పడమటి ఆంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అనాకులం గోశాలలో గోమాతలకు రాజేష్ కుమార్ అందించిన పళ్లు పూజా సామగ్రి తో పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ%శీ%లో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అక్కడినుండి పార్టీ కార్యాలయానికి చెరుకొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బురద రోడ్డు, పందుల దుర్గంధంలో విద్యార్థుల జీవనం



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్ నుంచి పాఠశాలకు వెళ్లే మార్గం గుంతలతో నిండిపోవడంతో వర్షాకాలంలో రోడ్డంతా బురదగా మారింది. చిన్నారులు బురదలో నడుస్తూ తరగతులకు చేరుకోవాల్సి వస్తోంది. హాస్టల్ సమీపంలో పందులకు దానా, కుర్తి వేయడం వలన దుర్వాసన వ్యాపించి విద్యార్థులు ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. విద్యా అభ్యాసం కోసం హాస్టల్‌లో ఉంటున్న పిల్లలు ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సమస్యను పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇంకా పరిష్కారం కాని స్థితి. గుంతల మాయమైన రోడ్డుపై మట్టి వేసి సరిచేయాలని, పందులకు దానా వేయడాన్ని తక్షణమే ఆపించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వ ర్యంలో ఉప్పునుంతల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18,000, 50 లక్షల ఇన్సూరెన్స్, ప్రమోషన్లు, రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశం అనంతరం మండల స్థాయి నూతన కమిటీని ఆశా వర్కర్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల కమిటీలో అధ్యక్షురాలిగా కాట్రావత్ అనూష, ప్రధాన కార్యదర్శిగా జి. హేమలత, కోశాధికారిగా టి. విజయ, ఉపాధ్యక్షురాలిగా సాలమ్మ, సహాయక కార్యదర్శిగా ఏ. గెలువమ్మ బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా నర్మదా, శ్రీమాతమ్మ, కేష్లి, అలివేలు, లక్ష్మి, సుగుణమ్మ, పార్వతమ్మ, ప్రమీల, పద్మ, జయమ్మ, రజిత, చిట్టి, పార్వతమ్మ, రేణమ్మ, మొగులమ్మ, చంద్రకళ తదితరులు మొత్తం 20 మంది ఎన్నికయ్యారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణ సస్యశ్యామలం

### - టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణ సస్యశ్యామలమైందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు. కాళేశ్వరం పైన కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా మండల కేంద్రమైన కోయిల్ కొండ చౌరస్తాలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోదీపురం రవి, సయ్యద్ జలలోద్దీన్( షమీం),రాజ్ కుమార్, వాసు రాథోడ్, నారాయణరెడ్డి, నారాయణ గౌడ్ ,వెంకట్ నాయక్, రాజా వర్ధన్ రెడ్డి, రాజు, ప్రభాకర్ రెడ్డి, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జనసేన నాయకులు రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. హనుమాన్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో జన సైనికులు, ఆదిత్య నితీష్, బాల రామచంద్రయ్య, సందీప్, సాయి, శీను, బబ్లు, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివి

- రేపు దివంగత జగదీశ్వర్ రెడ్డి విగ్రహావిష్కరణ
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం, టీపీసీసీ అధ్యక్షులు
- విలేకరుల సమావేశంలో టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత, ఈ ప్రాంత అభివృద్ధి కోసం దివంగత మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలు, భావజాలం కోసం అధికారంలో ఉన్నా లేకున్నా జగదీశ్వర్ రెడ్డి పనిచేశారని గుర్తుచేశారు. విద్యార్థిదశ నుంచి రాష్ట్ర, జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. టీడీపీ హయాంలో ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం పార్టీకి చెందిన ఇతర నాయకులతో కలిసి కొల్లాపూర్ నుంచి నారాయణపేట, అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రలు చేసినట్లు తెలిపారు. ఈనెల 4న జిల్లా కేంద్రం పద్మావతీకాలనీలోని గ్రీన్ బెల్టులో మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి విగ్రహాష్కరణ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణ రావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు సర్సింహారెడ్డి, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, రాజేందర్ రెడ్డి, గోపాల్ యాదవ్, జహీర్ అఖ్తర్, లింగం నాయక్, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతల ఎంపీడీవో కార్యాలయంలో తుది ఓటర్ల జాబితా విడుదల



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండలంలోని పోలింగ్ స్టేషన్ల వారీగా, గ్రామపంచాయతీ వార్డుల వారీగా తుది ఓటర్ల జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ లాల్ అధికారికంగా విడుదల చేశారు. ఈ తుది ప్రచురణతో ప్రతి గ్రామంలో ఉన్న ఓటర్ల వివరాలు స్పష్టంగా అందుబాటులోకి వచ్చాయి. గ్రామ ప్రజలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పేర్లు, కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఎలాంటి అభ్యంతరాలు, సవరణలు అవసరమైతే నిర్ణీత గడువులోగా సమాచారం అందించాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద ఈ జాబితాను పరిశీలించేందుకు అవకాశం కల్పించామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ : జిల్లా కలెక్టర్



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్లనమ్మకాన్నిపెంపొందించేలా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లింగాల మండల కేంద్రంలోని వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సేవలపై వివరంగా ఆరా తీశారు. కమ్యూనిటీ సెంటర్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సేవలందించాలని సూచించారు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన సూచనలు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. పలువురు రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే ప్రతి ఉద్యోగి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. సేవల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠినచర్యలు తీసుకోవడానికీ సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిత్యం వచ్చే గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రసవాలకు దగ్గర తేదీల్లో ఉండే గర్భిణీలను కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో ముందుగానే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - రైతులకు యూరియా సరఫరా చేయాలనీ బిఆర్‌యస్ ధర్నా



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతాంగ సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బి ఆర్ యస్ జిల్లా నాయకులు కె టి తిరుపతయ్య అన్నారు. మంగళవారం కేటీఆర్ పిలుపుమేరకు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎరువుల కొరత,రైతుల సమస్యలపై, కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద రాజకీయం చేస్తు కక్షపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు నిరసనగా రైతులకు మద్దతుగా లింగాలలో ధర్నా నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీగా బయలు దేరి రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనలతో ప్రజలు విసుకు చెందాలని ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. సరైన రైతాంగ విధానాన్ని రాష్ట్రంలో యూరియా, ఇతర రసాయన ఎరువుల కొరత రైతులను తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టేసిందని విమర్శించారు. మార్పు కోసమే అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఎరువుల కోసం రైతులు కోసపడిన తెచ్చారని రైతులు వాపోతున్నారని, పంటలకు యూరియా అందించాల్సిన సమయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్టుగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రైతులకు ఎరువులు సమయానికి అందకపోవడం వల్ల పంట నష్టాలు తప్పడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన వ్యూహంతో ముందుకువచ్చి, ఎరువుల సరఫరా నిరవధికంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. బీఆర్ యస్ రైతుల పక్షాన నిలబడి,వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, వివిధ గ్రామాల బి ఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభు త్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డులను అందిస్తున్నామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 60 మంది పేద కుటుంబాలకు రేషన్ కార్డును పంపిణీ చేయడం జరిగిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నటి నుండి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందని ఆనంద్ కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు పార్వపాకుల శేఖర్, సైదుల్ యాదవ్, దున్న సురేష్, శీను, శేఖర్, రాము, మహేష్ ఉన్నారు.

## నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్ పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్ ను మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోనూ, మండలపరిధిలోని కొండాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హరలింగం, మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, ఏఎంసి డైరెక్టర్లు, నాయకులు భూపాల్ రెడ్డి,మహేక్,కోట్ల రాజేష్, ఖాజా, రమేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, నర్సింలు, శంకర్ నాయక్, యువత అధ్యక్షులు నీలకంఠ, సత్యం, నర్సింలు, రాము, గోపాల్ నాయక్, బాల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నిరసన



**గోపాలపేట మేజర్ న్యూస్:** కాలేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ మండల నాయకులు స్థానికమండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏండ్లు అవుతున్న 10 శాతం మిగిలిపోయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా తమ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడం కోసం కేసీఆర్‌పై కుట్రతో కమిషన్ వేసి దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు నిజంగా రేవంత్ రెడ్డి పాలమూరు ముద్దుబిడ్డ అయితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు కేంద్ర జలవనరుల ఇంజనీర్స్ కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శించి కెసిఆర్ అద్భుతం సృష్టించారని కితాబ్ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరువద్దని అన్నారు టిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడుబాలరాజు నాయకులు తిరుపతి యాదవ్ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు బర్దే గోపాల్ బిళ్ళకంటి రాజు వెంకటయ్య రాంబాబు దారం పోగు నాగరాజు రవి రాజేష్ గౌడ్ రాజీష్ చారి బాల్ రెడ్డి ఎండి జాంగిర్ నారాయణరావు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరరావు ధర్మయ్య మన్యం నాయక్ కృష్ణారావు సత్యనారాయణ వెంకటయ్య తిరుపతయ్య గౌడ్ మనీష్ బాబు కురుమయ్య లక్ష్మారెడ్డి శంకరయ్య వెంకటేష్ తదితరులు న్నారు.

## 11వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్‌లో మెరిసిన ఆర్టికల్చర్ కళాశాల విద్యార్థి



**పెద్దమందడి మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీలో ఆగస్టు 30,31 తేదీలలో నిర్వహించిన 11వ తెలంగా ణ జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌లో శ్రీకొండ లక్ష్మణ్ హార్టికల్చర్ కళాశాల విద్యార్థి ప్రతిభ చాటారు యూజీ మొదటి సం"రం చదువుతున్నటు వంటి ఉదయ సిద్ధార్థ %ఖ%/20 షార్ట్ పుట్ విభాగంలో వనపర్తి జిల్లా నుంచి రాష్ట్రస్థాయిలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడారంగంలో రాణించినవారు అన్ని రంగాలలో ముందుంటారని వారు అన్నారు ఉద్యాన కళాశాలలో చదువుతో పాటు ఆటల పోటీలలో ఇతర కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ శంకర్ స్వామి షహనాజ్ గౌతమి శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్ మహేష్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుదాం

### - బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బీ.సీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి






**వెల్దండ మేజర్ న్యూస్ :** అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుదాం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ. బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి. అన్నారు మంగళవారం మండల పరిధిలోని కుప్పగండ్ల. గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఆరూ గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా బిజెపి. రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ. బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని. కేవలం గద్దెనెక్కడం కోసమే ప్రజలను నమ్మించి ఓట్లు దండుకున్నారని. వారన్నారు. కుప్పగండ్ల గ్రామం లోని 18. వందల ఎకరాల గిరిజన భూములకు ఇప్పటికీ పట్టాలు లేవని వెంటనే వాటిని అమలు చేయాలని వారు అన్నారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని తట్టి లేపేందుకే నిరాహార దీక్షలని వారన్నారు. మండల అధ్యక్షులు కురుమిద యాదగిరి. మాజీ సర్పంచ్. శారదమ్మ. నాయకులు. మోహన్ రెడ్డి. కృష్ణారెడ్డి. జంగయ్య యాదవ్. బాలస్వామి. చక్రవర్తి గౌడ్. పరమేష్. రమేష్ గౌడ్. శ్రీనివాస చారి. సుబ్బయ్య గౌడ్. మట్ట విష్ణు. రవి కుమార్. రమేష్. పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యను బోధించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈవిద్యా సంవత్సరంలో జిల్లా నుండి పదవతరగతిలో ఏ ఒక్కవిద్యార్థి ఫెయిల్ కాకుండా ఉపాధ్యాయులు గుణాత్మక విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలను తిరిగి పరిశీలించిన కలెక్టర్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి రూ. 31 లక్షలు ఉన్నాయని వాటితో అదనపు గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఎ.ఈను ఆదేశించారు. ప్రస్తుతానికి బాలభవన్ భవనాన్ని కూడా తాత్కాలికంగా తరగతి గదులుగా వాడుకోవాలని సూచించారు. ఖాన్‌అకాడమీ కంప్యూటర్ తరగతులనుసద్వినియోగం చేసుకోవాలి. సామాన్య శాస్త్రం, గణిత శాస్త్రం విద్యను బాగా నేర్చుకునేందుకు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటు చేసిన కంప్యూటర్ విద్యను విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయిని ఆదేశించారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఇప్పటికె కంప్యూటర్లు, అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినందున అవసరమైన విద్యను విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలభవన్ కేంద్రంలో నటరాజ విగ్రహానికి పూజలు చేసిన కలెక్టర్ బాల భవన్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ అక్కడ నాట్య శిక్షణ పొందుతున్న విద్యార్థులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. బాల భవన్ లో ఏ వయసు పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తారు, ఏఏ సమయాల్లో నేర్పిస్తారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన నటరాజ విగ్రహానికి దీపం వెలిగించి పూజలు చేశారు. అనంతరం విద్యార్థులతో ఫోటో దిగారు.జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని, ఎ.యం.ఓ మహానంది, మండల విద్యా అధికారి మద్దిలేటి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. ఉమాదేవి, ఉపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అభివృద్ధికి నోచుకోని 21వ వార్డు దళితవాడ : పరమేశ్వర చారి



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** కేంద్రంలోని 21వవార్డు దళితవాడను సిపిఎంపార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి పుట్ట ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ ప్రధానంగా దళితవాడ 21వ వార్డు ట్రాన్స్ఫారం దగ్గర డ్రైనేజీ పనులు పూర్తిచేయక రోడ్డుపై పారుతున్న మురికి నీరు ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పూర్తిచేయాలని కోరారు. ఇండ్ల మధ్యలో మురికి నీరు ప్రవహిస్తు న్నందున దోమల బెడద విపరీతంగా ఉందని జ్వరాలతో చాలామంది ప్రజలు బాధపడుతున్నారని అధికారులు స్పందించి తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని అదేవిధంగా దళితవాడలో నివసించే నిరుపేదలు చాలామంది ఉన్నా, వారికి ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం అధికారులు స్పందించి నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కొందరికి అర్హులు మీరు అని చెప్పి సర్టిఫికెట్లు ఇచ్చిన వారు బేస్మెంటు చేసుకున్న నేటి వరకు రూపాయలు రాలేదు కూలీ చేసు కుని జీవించే వీరు బయట వడ్డీలకు తీసుకు వచ్చి వడ్డీలు కట్టుకునే పరిస్థితి ఏర్పడినది ఇప్పటికైనా అధికారులు స్పందించి బేస్మెంట్ చేసుకునే వారికి మొదటి విడత లక్ష రూపాయలు ఇవ్వాలని రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించడ మైనది ఈ యొక్క కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు ,డి, కురుమయ్య, రాబర్ట్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని వినాయక విగ్రహాలను నాగనూలు చెరువులో నిమర్జనం చేయాలి

### - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** వర్షాలు సమృద్ధిగా కురిసినందున జిల్లాలోని అన్ని గ్రామాలలోని చెరువులు నిండుకుండలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ముఖ్యపట్టణాలైనా నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాలలో మునిసిపల్ శాఖ మరియు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత నిమజ్జన ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని .గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులందరికీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ యొక్క ముఖ్యమైన సూచనలు నాగర్ కర్నూల్ పట్టణంలో అన్ని గణేష్ విగ్రహాలను నాగనూల్ చెరువులో నిమజ్జనం చేయుటకు గాను ఏర్పాటు చేయడం జరుగుతుందని నాగర్ కర్నూల్ పట్టణంలో తొమ్మిదో రోజు అనగా 04/09/2025 నాడు ఎక్కువ సంఖ్యలో నిమజ్జనాలు ఉన్నందున అందుకుగాను నిమజ్జన ప్రదేశంలో లైటింగ్, రెండు క్రేన్లు మరియు 24 గంటలు పోలీస్ సిబ్బంది, గజ ఈతగాలను నియమించడం జరుగుతుందని భక్తులందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి ఏమనగా చెరువులన్నీ నిండుకుండలా ఉన్నాయి కాబట్టి దయచేసి ఎవరు కూడా త్రాగిన మైకంలో ఎవరు కూడా నిమజ్జన ప్రదేశానికి రావద్దని అదేవిధంగా నిమజ్జన సమయంలో ఎవరు కూడా చెరువులకు దిగవద్దని నిమజ్జన సమయంలో తల్లిదండ్రులతో పాటుగా పిల్లలు కూడా నిమజ్జన ప్రదేశానికి వచ్చినట్లయితే వారిని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పిల్లలు ఎవరిని కూడా చెరువులోనికి దిగకుండా చూసుకోవాలి. మీకు ఎక్కడైనా ఏదైనా సమస్య వచ్చినట్లయితే డయల్ 100 గాని లేదా నాగర్ కర్నూల్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 57709 గాని సమాచారం ఇవ్వగలరు. మీ భద్రతే మాకు ముఖ్యం కాబట్టి,భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. వినాయక నిమజ్జనాలు ఉన్నందున మంగళవారం నాగనుల్ చెరువు దగ్గరికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించి జిల్లా పోలీస్ ఆఫీసర్ కి దిశా నిర్దేశాలు తెలియజేశారు

## ఈనెల 12వ తేదీలోపు 2024 25 ఖరీఫ్ సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి అందించాలి

### - జాయింట్ కలెక్టర్ కిమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్: మంగళవారం అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ వనపర్తి, జిల్లా మేనేజర్ సరఫరాల సంస్థ మరియు జిల్లా పౌరసరఫరాల అధికారి ఆత్మకూరు మండలంలో గల లక్ష్మీ ఆగ్రో టెక్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. సీఎంఆర్ బియ్యం ఎఫ్సీఐకి సకాలంలో పంపి ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపల డెలివరీ చేయగలరని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా ఖరీఫ్ 24 - 25 సీజన్ సంబంధించింది 12.9.2025 వరకు ఉంది కాబట్టి గడువు తేదీ దృష్టిలో పెట్టుకొని సీఎంఆర్ ఖరీఫ్ 24- 25 సకాలంలో ఎఫ్సీఐకి పంపగలరని ఆదేశించడం జరిగింది.

## బిజ్వార్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఊట్కూర్ మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర క్రీడల శాఖ, మత్స్య డైరీ శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఈ పనులు ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, రాయికోడు ఆనంద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోరం మహేష్ రెడ్డి, ఊట్కూరు టౌన్ అధ్యక్షుడు కొక్కు లింగం, భీమకవి, గ్రామ నాయకులు వెంకట్ రెడ్డి, ఆశప్ప, సుధాకర్ రెడ్డి, నగేష్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, సిద్ధు, కొత్తపల్లి కాంట్రాక్టర్ జుకరయ్య, అంజి, కేశవులు, డాక్టర్ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి బాలుడి ప్రాణం కాపాడిన నామాజీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : రక్తం లేక ఆపదలో ఉన్న ఏడాది బాలునికి నారాయణపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ రక్తం ఇచ్చి ఆపదనుంచి గట్టెక్కించారు. ఈ సంఘటన మంగళవారం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగింది. ఊట్కూర్ మండలం చిన్న పోర్ల గ్రామానికి చెందిన హన్మంతు ఏడాది వయసు కుమారుడు వేణు కు శరీరంలో నాలుగు శాతం రక్తము మాత్రమే ఉండడంతో అత్యవసరంగా ఓ నెగిటివ్ %శీ%ం బ్లడ్ కావాలని డాక్టర్లు సూచించారు.అందుకోసం తండ్రి ప్రయత్నం చేసి ఆ బ్లడ్ గ్రూపు ఉన్న నందు నామాజీ ని సంప్రదించి అడగగానే ఆయన ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్తం అందించి ఆబాలుడిని కాపాడారు.రక్తం ఇచ్చిన నందు నామాజీ కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తన రక్తం ఒక భవిష్యత్ ఉన్న బాలునికి ఉపయోగపడడం ఆనందంగా ఉందని నందు నామాజీ అన్నారు.

## కురుస్తున్న వర్షాలకు రోడ్లు ధ్వంసం

### - చోద్యం చూస్తున్న ఆర్అండ్‌బి అధికారులు : బిజ్వార్ మహేష్ గౌడ్



ఊట్కూర్ మేజర్‌న్యూస్: మండల పరిధిలో కురుస్తున్న వర్షాలతో రహదారులు గుంతల మయమై ప్రమాద కరంగా మారాయని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. పులిమామిడి%-%బిజ్వార్%-% అవుసలోని పల్లి గ్రామాల మధ్య బీటీ రహదారి తీవ్రంగా దెబ్బతిన్నందున వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారిపై నిల్వ నీరు ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రాత్రివేళల్లో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇన్ని సమస్యలు ఉన్నా ఆర్ అండ్‌బి శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే ధ్వంసమైన రహదారులను మరమ్మతు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## భాషా పండితుల పాత్ర కీలకం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్,మేజర్‌న్యూస్: విద్యార్థులను మలచడంలో భాషా పండితుల పాత్రచాలా కీలకమైనదని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల భాషా పండితులకు మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నప్పటి నుంచి అన్ని ల్యాంగ్వేజెస్‌లో మెరుగ్గా రాణించడానికి భాషాపండితులు నాకు సహకరించారని అందువల్లనే నేను ఈ రోజు ఏవేదిక మీదైనా అనర్గళంగా మాట్లాడగలనంటే అది మా భాషా పండితుల ఆశీర్వాదమే అని ఆయన చెప్పారు. మ్యాథ్స్, సైన్స్, బయాలజీ, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో పట్టు సాధించేందుకు ల్యాంగ్వేజెస్ ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. ఇతర సబ్జెక్టులను సులభంగా అర్థం చేసుకోవచ్చు అని ఆయన చెప్పారు. శతశాతం కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గాయని ఇదిఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. కార్పోరేట్ విద్యావ్యవస్థ ద్వారా గతపది పదిహేనేళ్ళుగా ల్యాంగ్వేజెస్‌ను విద్యార్థులు వారి తల్లిదండ్రులు సైతం విస్మరిస్తూ వస్తున్నారని, ప్రధానంగా సైన్స్, మ్యాథ్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో మాత్రమే విద్యార్థులకు మెలుకువలు నేర్పించి, ల్యాంగ్వేజెస్‌ను విస్మరించే ప్రయత్నం జరిగింది అనిఆయన చెప్పారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు తెచ్చిపెట్టే అంశం అని అన్నారు. భాషమీద పట్టు ఉండేవారికే నాయకత్వ లక్షణాలు ఉంటాయన్నారు. పివి నర్సింహారావు, ఎన్టీఆర్ లాంటివారు భాషపైన పట్టు సాధించారు కాబట్టే వారు నాయకత్వాన్ని పునికిపుచ్చుకున్నారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇస్తూఅన్ని సబ్జెక్టుల్లో కేవలంపాస్ మార్కులతో కాకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పుస్తక పఠనం అలావాటు చేయాలని, నిత్యం ఏదైనా దినపత్రికను విద్యార్థుల చేత చదివించాలని, పత్రికలు చదివితేనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పడుతుందన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా, నాగరికులుగా తయారు చేయడానికి భాషా పండితులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాలలో స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రిజిస్టర్ మేయింటేన్ చేయాలన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ఎన్నోకంపెనీలు మన దేశానికి వచ్చే అవకాశం ఉందన్నారు. మన పిల్లలు ప్రపంచంలో ఎవరికీ తీసిపోరన్నారు. మన జిల్లాను కాపాడేది కేవలం విద్య ఒక్కటే అన్నారు. మనకు చదువు ఒక్కటే వనరులు కాబట్టి, పెట్టుబట్టి వరంగల్ నగరానికి తేలిపోయే ఐఐటి కళాశాలను పట్టుబట్టి మహబూబ్ నగర్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న వార్షిక ఫలితాల అనంతరం మహబూబ్ నగర్ గురించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చించేలా నేను చేస్తానని, మీరు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు. ఉత్తీర్ణత శాతం పెంచడమే కాదు, పోటీ పరీక్షల్లో సైతం విద్యార్థులు విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కనీసం ప్రతి పాఠశాల నుంచి ఒక్కరు ఐఐటి కళాశాలలో సీటు సంపాదించే విధంగా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలి అని ఆయన సూచించారు. వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలనుకున్న ఏకైక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అని, తలరాతను తరతరాలు మార్చాలనుకొనే సంకల్పం ఎమ్మెల్యేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, సిఎంఒ బాలు యాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఇఓ పాల్గొన్నారు.

## ఖబర్దార్ రేవంత్ రెడ్డి నినాదాలతో దద్దరిల్లిన గద్వాల

### - కాళేశ్వరం పై కాంగ్రెస్, బీజేపీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు
### - పార్టీ శ్రేణులతో కలిసి, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలని బీఆర్ఎస్‌గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అన్నారు. గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌక్ దగ్గర నల్లబ్యాడ్జీలు ధరించి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి, రహదారిపై ధర్నా చేసి,నిరసన తెలిపి,రాస్తారోకో నిర్వహించారు. బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతాతప్పుల తడకగా ఉన్నదని విమర్శించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేక కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలించ దానికి చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి, కేంద్రంలోని నరేంద్రమోదీ దగా చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచార ణను సీబీఐకి అప్పగించే కుట్రను తీవ్రంగా ఖండిస్తు న్నట్లు తెలిపారు. కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. రోజుకో మాటతో కమిషన్ల పేరిట రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు గర్వకారణమని, గోదావరి జలాలను ఎత్తిపోసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, చక్రధర్ రావు, మోనేష్, జి.రాఘవేంద్ర రెడ్డి, ఆతుకూరి రెహమాన్, గంజిపేట రాజు, శ్రీనివాస్ గౌడ్, రాజారెడ్డి, బీచుపల్లి, సోమశేఖర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి,ఎస్.రాము నాయుడు, శ్రీ రాములు, చక్రిధర్ రెడ్డి, బాసు గోపాల్, రాయపురం వీరేష్, ఆటో ముక్బల్, ఎండి. మాజ్, కిష్టప్ప, రామకృష్ణ ముదిరాజు, తిమ్మప్ప, గౌడ్, వెంకటేశ్వర్ల రెడ్డి, మహదేవప్ప, వీరేష్ గౌడ్,ముని మౌర్య, రామ్మోహన్, రవి, సామెలు, గంగాధర్, పూడూరు అంజి, రాము, కంగారు తిమ్మప్ప, గోవిందు, అబ్రహం, శ్రీనివాసులు, జగదీష్, నరసింహులు, ఆంజనేయులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలి : రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్: వర్షాలకు పాడైన రోడ్లు వెంటనే మరమ్మతులు చేపట్టాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఆర్అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదలశాఖకు సంబంధించిన బీటీ, మట్టి రోడ్లను మంగళవారం జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్టీఓ ఆఫీస్, పాత బస్టాండ్ మీదుగా పళ్ళా బ్రిడ్జ్, ఎంబీచర్చి ఆర్అండ్‌బీ రోడ్లను చూశారు. అటు నుంచి ఎక్లాస్ పూర్ మార్గంలోనిలోకపల్లి లక్ష్మమ్మ గుడికి వెళ్ళే మట్టి రోడ్డును పరిశీలించారు. ఇటీవలే లోకపల్లి లక్ష్మమ్మ జాతరకు ముందు ఆ రహదారిని మట్టి వేసి చదును చేయగావారం క్రితం కురిసిన వర్షాలకు ఆ మట్టి రహదారి కొంచెం దెబ్బ తిన్నదని, పై నుంచి వచ్చే వాన నీరు రహదారి పైకి చేరకుండా చిన్న కల్వర్టు మాదిరిగా పైపులు వేయాలంటే రహదారి పక్కనఉన్నవెంచర్ యజమాని నిరాకరిస్తున్నాడని పీఆర్ఈఈ హీర్యా నాయక్‌కలెక్టర్‌కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. జాతరకు ఎంత మంది భక్తు లు వస్తారని ప్రశ్నించగా దాదా పు 50 నుంచి 60 వేల మంది వస్తారని లోకపల్లి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇటీవలే జాతర జరిగిందని వారు చెప్పారు. అనంతరం కలెక్టర్ ఊట్కూరు మండలం వల్లంపల్లి గ్రామానికి వెళ్ళే మట్టి రహదారిని పరిశీలించారు. వర్షంవస్తే ఆ రహదారి చిత్త డిగా మారుతుందని, తాత్కాలిక మరమ్మతుపనులు చేస్తామని పంచాయతీ రాజ్ అధికారులు తెలపగా, ఇంత కు ముందు ఆ రహదారి మరమ్మతులకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి? ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయి అనే వివరాలను ఆమె అడిగి తెలుసుకు న్నారు. చివరగా పట్టణంలోని యాదగిరి రోడ్డు మార్గంలో గల కొత్త కాలనీకి వెళ్ళేదారిలో ఉన్న లోలెవల్ కల్వర్టును కలెక్టర్ పరిశీలిం చారు. ఇటీవలే ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వాన నీరు కల్వర్టుపైకి చేరి రాకపోకలు నిలిచి పోయా యని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి చొరవతో అవతలి వైపు నుంచి తాత్కాలిక దారిని ఏర్పాటు చేయ డం జరిగిందని ఆ కాలనీ వాసులు కలెక్టర్‌కు తెలిపారు. అయితే కల్వర్టు కింద నుంచి వాన నీరు ముందుకు పోకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు, ముళ్ళ పొదలు ఉన్నాయని వాటిని తొలగింపజేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కల్వర్టుఎత్తు పెంచి నిర్మించేందుకు ప్రతిపాదిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారు లతో విపత్తు నిర్వహణ నిధుల వినియోగంపై కలెక్టర్ చర్చించారు. విపత్తు నిర్వహ ణ నిధులకు సంబంధించి రోడ్లు, కల్వర్టులు, తెగిన చెరువులు, కుంటల మరమ్మ తులకు ప్రతిపాదనలు సిద్ధంచేసి ఇవ్వాలని కలెక్టర్ ఆయాశాఖల అధికారు లను ఆదేశించారు. ఆర్అండ్‌బిఈఈ. వెంకటర మణ, డీఈ రాములు, నీటిపారుదల శాఖ ఈఈ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, పి.ఆర్.ఆర్అండ్ బిఏఈలు పాల్గొన్నారు.

## బాలల సంక్షేమం అందరి బాధ్యత

**దరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బాలల సంక్షేమంపై అందరూ బాధ్యత తీసుకోవాలని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల అన్నారు. మండలంలోని ఆశా కార్యకర్తలకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో 1098 సేవలు మరియు బాలల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందని, 24 గంటలు సేవలు అందించే ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ అని అన్నారు. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని ఆకాంక్షించారు. ఆడపిల్లలపై సోదరభావంతో ఉండాలని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి వివరిస్తూ ఈచట్టం బాలలకు రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. బాలల సమస్యల పరిష్కారం కోసం 1098కి సమాచారం అందించాలని సూచించారు ఫోన్ చేసి పిల్లల యొక్క సమస్యలు తెలిపిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి సమాచారం తమకు అందించాల ని ఆమె కోరారు. బాల కార్మికులు గా ఎవరైనా పనిచేస్తున్న కూడా ఆ పిల్లలను రిస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరుగుతుందన్నారు. బాల కార్మిక నిషేధ చట్ట ప్రకారం పనిలో ఉంచుకున్న యజమాని మరియు తల్లిదండ్రులపై కేసు నమోదు అవుతుందన్నారు. గ్రామాలలో ఆశ కార్యకర్తలు దృష్టిలో ఉన్నటువంటి ఏదైనా వ్యాధులతో బాధపడుతున్నటువంటి చిన్నారులు ఉన్నట్లయితే సమాచారం అందిస్తే వారికి ఎక్కడైనా పునరావాసం ప్రభుత్వం కల్పిస్తుంది కాబట్టి అలాంటి చిన్నారులు ఉంటే సమాచారం అందించగలరు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం నుంచి బేటీ బచావో బేటి పడావో మరియు సుకన్య సమృద్ధి యోజన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ దస్తగిరి, మహిళా సాధికారత సభ్యులు సరోజ మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్ లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంచార్జీ ఏపీఎంగా బాధ్యతల స్వీకరణ



**మాగనూర్ మేజర్‌న్యూస్:** మండల ఇంచార్జీ ఏపీఎంగా దండు బస్వరాజ్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనను స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ఏపీఎం మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు, ప్రజల సమిష్టి సహకారంతో మండలాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు వెంకటమ్మ, గంగాధర్, కురుమన్న, రుక్మిణి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ హరిత విద్యాలయ రేటింగ్ పై శిక్షణ



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని పీఎం శ్రీబాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వచ్ఛ్ హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌విఆర్) పై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవి మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి సదుపా యం, మరుగుదొడ్లు, చేతులు కడుక్కోవడానికి సౌకర్యాలు, వ్యర్థాల వర్గీకరణ, పచ్చదనం వంటి అంశాలు ఎస్‌హెచ్‌విఆర్‌లో కీలక ప్రమాణాలని తెలిపారు. విద్యార్థులలో పరిశుభ్రత అలవాట్లు పెంపొందించడం, పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపడం, పర్యావరణానుకూల జీవనశైలిని అలవరచుకోవడమే ఈ మిషన్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. అలాగే ఎస్‌హెచ్‌విఆర్‌లో భాగంగా పాఠశాలలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో గుర్తింపులు లభించే అవకాశముందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు%-%విద్యార్థులు చురుకుగా పాల్గొని పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణలో ఎంఈఓ మాధురి, జిహెచ్ఎమ్ కుసుమ, ఎస్ హెచ్ వి ఆర్పీలు నర్సిములు, నర్సింహారెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్ల జాబితా విడుదల



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** ఊట్కూరు గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా మంగళవారం విడుదలైంది. ఈ జాబితాను పరిశీలన కోసం ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచినట్లు మండల అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులు లేదా సవరణలు కోరేవారు సంబంధిత శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారికే అభ్యంతరాలు సమర్పించాలని ఆయన సూచించారు.

## కాళే శ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి

**- కాళేశ్వరం మీద కుట్రలు చేస్తే కాలగర్భంలో కలిసిపోతావు రేవంత్ రెడ్డి**

**- తెలంగాణ రాష్ట్రానికి జీవనధార కాళేశ్వరం ప్రాజెక్టు**



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో వైయస్సార్ చౌరస్తాలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డుపై బేటాయించి,రాస్తారోకో నిర్వహించి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంకటేష్ నాయుడు, రాజారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పాలనను ఆపేసి, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగదు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరదాయనని తెలంగాణ ప్రజల రైతాంగానికి అన్నపూర్ణగా నిలిచిందన్నారు. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ దురుద్దేశంతోనే కెసిఆర్ పేరును అప్రతిష్టపాలు చేసే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. కేవలం రెండు పిల్లల్లో మాత్రమే పగుళ్లు వచ్చాయని. వాటిని మరమ్మతులు చేపట్టకుండా ఒకసారి విజిలెన్స్ కమిషన్ ఇంకోసారి ఎన్డిఎస్ఏ అని ఘోష కమిటీలని అనేక కమిటీల కమిషన్ల పేరుతో విచారణకు ఆదేశించి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాళేశ్వరం ప్రాజెక్టును అపవిత్రం చేసిన దద్దమ్మ రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు.రాబోవు రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని. వచ్చిన వెంటనే ప్రాజెక్టును మరమ్మతులు చేసి తెలంగాణ రైతన్న లకు నీళ్లను అందిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలను ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, శ్రీనివాస్ గౌడ్, అబ్రహం, భరత్ సింహారెడ్డి, లక్ష్మయ్య, రాముడు, జమ్మన్న, ఆంజనేయులు, గోవిందు, ప్రహ్లాద్, రవీందర్, దేవదాస్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** బీసీ రిజర్వేషన్లపై ముందుకు పోయి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ భావించి ఉంటే తమిళనాడు రాష్ట్ర తరహాలో ప్రయత్నాలు చేస్తే తప్ప ముందుకు వెళ్లే పరిస్థితి లేదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి దాన్ని 9వ షెడ్యూల్లో చేర్చితే 31బి ప్రకారం రాజ్యాంగ రక్షణ ఉండే అవకాశాలు ఉంటాయని అలాగే ఈ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తే న్యాయస్థానాల్లోనూ కొట్టి వేసే పరిస్థితి ఉండదన్నారు. ఈరోజు రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలను నడిపిస్తున్నది .అగ్రవర్గ నాయకులే కాబట్టి వాళ్ల రాజకీయ లబ్ధి, స్వలాభం కోసమే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. చాలా రాష్ట్రాల్లో రిజర్వేషన్లను జీవోల ద్వారా 50 శాతం దాటి ఇవ్వాలని చూసినప్పుడు కోర్టులు కొట్టివేయడం చూసామన్నారు. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అలాగే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వేషన్ల పెంపు కోసం ప్రయత్నించగా హైకోర్టులు కొట్టివేసిన సంగతిని మరువద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తుంటే బీసీలకు రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం లేదని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్ట కుండా దాదాపు 8 నెలలు కాలాన్ని వృధా చేశారాన్నారు.మొక్కుబడులుగా కమిటీలు వేస్తూ చివరకు కులగణన రిపోర్టు కూడా బయట పెట్టలేదని అలాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఎలా నమ్ముతామని శ్రీనివాస్ సాగర్ అనుమానం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛందంగా బిజెపి పట్టణ బంద్ విజయవంతం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణంలో బిజెపి బందుకు పిలుపునివ్వడంతో బిజెపి నాయకుల పై అక్రమ అరెస్టులు, కేసులు నిరసిస్తూ బిజెపి పార్టీ బంద్ పిలుపునివ్వడంతో వర్తక వాణిజ్య సంఘాలు, విద్యాసంస్థలు, కళాశాలలు మర్చంట్ అసోసియేషన్, బులియన్ మర్చంట్, పలు కళాశాల,స్కూళ్లలో నోటీస్ బోర్డ్ లో సెలవు ప్రకటించడం జరిగింది వనపర్తి ప్రధాన కూడలిలో బిజెపి శ్రేణులు బందుకు సహకరించగలరని ర్యాలీలో పాల్గొనడం జరిగింది. వనపర్తి పట్టణ బిజెపి బంద్ ఉద్దేశించి వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ వనపర్తి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లను, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చి వారి కార్యకలాపాలను భారత ప్రధాని నరేంద్ర మోడీ ని శవయాత్ర తీసుకోవచ్చు,దిష్టిబొమ్మ దహనం చేసినారు, కేసు నమోదు చేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఎటువంటి కేసు నమోదు కాలేదు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిని అనుచిత వ్యాఖ్యలు చేసిన నిరసనంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంతో బిజెపి నాయకుల అరెస్టు చేసి, అక్రమ కేసు నమోదు చేశారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కి గట్టిగా బుద్ధి చెప్తాం పోలీస్ వ్యవస్థ ప్రజలను కాపాడి, వనపర్తి పట్టణం శాంతియుతంగా ఉండాలి కానీ, కాంగ్రెస్ నాయకుల ప్రజల మధ్య అలజడిని సృష్టించకూడదని హెచ్చరించారు బిజెపి శాంతియుతంగా చేసే కార్యక్రమాలపై అక్రమంగా కేసులు చేస్తే ఇంకా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు, మొరార్జీ నాయక్, బాబురావు, పద్మ,కుమారస్వామి, సీతారాములు, జిల్లా కార్యదర్శి రామ్ రెడ్డి, కాటమోని కృష్ణ గౌడ్, శివారెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్,జిల్లా పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూగుర రాములు, దంతోజ్ నవీన్, తన ఉపాధ్యక్షులు ఉంద కోటి అంజి, రాయన్న సాగర్,విజయ్, కడమంచి శివ తదితరులు పాల్గొన్నారు.

## సంతలో దొంగల విజృంభన ఆపేది ఎవరు!

**- భయంతో ప్రజలు, చూసి చూడనట్టు అధికారులు.**

**- సంతలో దొంగల నుండి రక్షించండి అంటూ ప్రజలు వేడుకలు**

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రతి మంగళవారం జరిగే సంతలో దొంగలు విజృంభిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంతలు చిన్న వ్యాపారుల జీవనాధారం. రైతు తన పంటను, కూలీ తన శ్రమతో సంపాదించిన సొమ్మును సంతలో ఖర్చు చేస్తాడు. కానీ ఈ మధ్య కాలంలో సంతలు దొంగల అడ్డాగా మారాయి.జేబుదొంగలు గుంపులుగా చేరి రద్దీని ఆసరాగా చేసుకుని ప్రజల సొమ్మును ఎత్తుకుపోతున్నారు. కూరగాయల బజార్ నుంచి బట్టల దుకాణం వరకు ఎక్కడికెళ్లినా జేబుదొంగల దందా ఉధృతంగా సాగుతోంది. ప్రజలు చేతులెత్తేసి భయంతోనే సంతకు వెళ్తున్నారు. ఎవరినో ఒకరిని దొంగలు దోచుకుంటున్నారు. మనం బతిమాలుకుంటే ఎవరు వింటారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కళ్ళముందే దొంగతనాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడంతో దొంగల ధైర్యం మరింత పెరుగుతోంది. ఈ పరిస్థితి కొనసాగితే చిన్న వ్యాపారులే కాదు, సంతకు వచ్చే సాధారణ ప్రజలకూ నష్టపోవాల్సి వస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు పర్వతాలు. చంద్రకల్ గ్రామానికి చెందిన పర్వతాలు సంతకు వచ్చి కూరగాయలు తీసుకుంటుండగా దొంగలు మొబైల్ ఫోను అపారించారని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలను పట్టుకోవాలని మొబైల్ ఫోన్ రికవరీ చేయాలని కోరుతున్నారు. ఉషన్న చిన్న కొత్తపల్లి గ్రామం. మంగళవారం సంతకు రావాలంటనే భయంగా ఉందని దొంగలు ఎప్పుడూ ఎలా విజృంభించి నగదు, మొబైల్ ఫోన్లను మాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సంతలో దొంగతనం చేసే వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

సూర్య
www.suryaa.com



# గణనాథుని సన్నిధిలో అన్నదానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో గణపతి మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొట్ల రాజేష్ మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి హాజరై గణనాథునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట ఏఎంసి చైర్మన్ హరలింగం, మైసమ్మ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డి



**కోడేరు, మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితని సస్పెండ్ చేసిన కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. కొద్ది రోజులుగా కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుంది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ పార్టీ నాయకుల పైఅసత్య ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం అని కేసీఆర్ గతంలోనే చెప్పారు. తప్పు చేస్తే కుటుంబ సభ్యులైనా సహించమని చెప్పారు. కన్నకూతురు కంటే కూడా కష్టంలో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం అని ఆయన అన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైందని అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు. ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్అని కొనియాడారు. ఈరోజు తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ ప్రజలు స్వాగతిస్తున్నారు. పార్టీలో ఎంత పెద్ద వారైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించే విధంగా నిర్ణయం ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వీర సైనికులు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి కెసిఆర్ ని మరోసారి ముఖ్యమంత్రి చేసే విధంగా కంకణబద్ధులై ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సభలకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలి

## - డీఎస్పీ వెంకటేశ్వర్లు



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఈనెల 30 వరకు జిల్లాలో 30 – పోలీస్ ఆక్ట్ అమలు ఉన్నందున ఊరేగింపులు, ధర్నాలు, రాస్తా రాకోలు, బహిరంగ సభలకు తప్పనిసరిగా ఎస్డీపీఓ (సబ్‌డివిజనల్ పోలీస్ కార్యాలయం) అనుమతి తీసుకోవాలని డిఎస్పి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతత కాపాడటం కోసం 30-పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉందని తెలిపారు. అలాగే, స్కూల్ విద్యార్థులు, అంబులెన్స్‌లు, అత్యవసర సేవలు, సామాన్య ప్రజలకు ఆటంకం కలగకుండా పోలీస్‌శాఖ అనుమతించిన ప్రదేశంలో సామరస్యంగా నిరసనలు జరుపుకోవాలని ప్రకటన ద్వారా సూచించారు. ప్రజలకు ఇబ్బంది, అసౌకర్యం కలిగించే వారు 30- పోలీస్ ఆక్ట్ కింద శిక్షార్హులవుతారని ప్రకటనలో హెచ్చరించారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల డిమాండ్ లేఖల పై చెల్లింపులు

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల హైయ్యర్ పెన్షన్ అమలుకై అందిన డిమాండ్ లేఖల ననుసరించి డీడీ ల రూపంలో డబ్బులు చెల్లించిన వారికి ఈ నెలలో హైయ్యర్ పెన్షన్ అమలు జరుపనున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజసింహుడు,జిబి పాల్ లు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం తమ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు హైదరాబాద్ బర్కత్ పూర పీఎఫ్ కార్యాలయంలో కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్ లను కలిసి డిమాండ్ లేఖల పై డబ్బులు చెల్లించిన, ఏరియర్స్ రాని వారి విశ్రాంత ఉద్యోగుల జాబితా ను అందజేసినట్లు వారు తెలిపారు. అలాగే డ్రైవర్, కండక్టర్, తదితర క్యాటగిరిలో క్యాజువల్, కాంట్రాక్టు సర్వీస్ పని కాలాన్ని పరిగణలోకి తీసుకొకుండా, రెగ్యులర్ సర్వీస్ కాలాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంనందున్న, హైయ్యర్ పెన్షన్ లెక్కించడం లో నష్టపోయారని, అట్టి నష్టాన్ని పూరించడానికి, కాంట్రాక్టు, క్యాజువల్ గా పనిచేసిన కాలాన్ని అట్టి ఉద్యోగులు తమ వివరాలను, ఆయా డిపోల నుండి సేకరించి హైదరాబాద్ ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్ భవన్ కు పంపేలా ప్రయత్నించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాయితి ఆశాదీప్ రెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన లస్కర్ శీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి 20వేల రూపాయల నగదును అందజేసి అండగా నిలిచారు, లస్కర్ శీను కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, జయసింహారెడ్డి, మాజీ వాడు సభ్యులు బాలక్రిష్ణ, ఆనంద్, అశోక్, మల్లేష్ గౌడ్, పాండు, జాంగిర్, జంగయ్య, ఇదమ్మయ్య , కృష్ణయ్య, బాలస్వామి, సర్వేశ్వర్, ఆంజనేయులు,చంద్రయ్య, వెంకటయ్య, కిష్టయ్య, సుల్తాన్, జావిద్, శివ తదితరులు ఉన్నారు.

## అడ్డాకులలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండపాలలో కొలువైన గణనాథులకు నిత్య పూజలు, అభిషేకాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో పలు వీధుల్లో కొలువైన గణనాథుల దగ్గర నిర్వాహకులు నిత్యాన్నదానాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన మండపాలలో వినాయక నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ నెలకొన్నది. క్రిందిగేరి వినాయక మండపం దగ్గర, సోమవారం రాత్రి నిర్వహించిన హరి భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పలువురు నాయకులు వినాయక మంటపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డిఎంహెచ్ఓ రవికుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్ తెలిపారు. మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్వో రవికుమార్ సందర్శించారు, వివిధ పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదని, సమయపాలన పాటించాలని సూచించారు, మలేరియా, డెంగు, టైఫాయిడ్ వంటి విష్వరాల నమోదు తీరును అడిగి తెలుసుకొని వాటి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు, అధికవర్షాలకు వచ్చే ఉత్పన్నమయ్యే అంటువ్యాదుల కట్టడిపై ప్రణాళికల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు, ఏఎన్ఎమ్‌లతో వైద్య సిబ్బంది తో సమావేశమై గర్భిణీస్త్రీలు, బాలింతలకు అందవల్సిన వైద్యం ఇతర సదుపాయాల అమలు విషయమై మార్గ నిర్దేశం చేశారు, అనంతరం డిఎంహెచ్ఓ గా నూతన భాధ్యతలను తీసుకొని మొదటి సారిగా రఘుపతి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా వైద్య అధికారి, సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలన్న కుట్రను మానుకోవాలి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న కుట్రలను మానుకోవాలని సేవాలాల్ జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ ఒక ప్రకటనలో కోరారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం లంబాడీలు కృషి ఎంతో ఉందని అలాంటి లంబాడీలను రాష్ట్ర ప్రభుత్వం జాబితా నుండి తొలగించాలని కుట్రలను మానుకోవాలని కోరారు కొంతమంది రాజకీయ స్వార్ధం కోసం కుట్రలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎమ్మెల్యేలకు హెచ్చరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న లింగంపల్లి గ్రామపంచాయ తీకి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భీమయ్య తో పాటు 20 మంది కార్యకర్తలు నారాయణపేట నియోజకవర్గ0 కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో చేరామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, సంపత్ కుమార్, రవి నాయక్, రామస్వామి, వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో బియ్యం అప్పగించాలి

# జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్



**వనపర్తి, మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు బియ్యం అప్పగించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిమ్య నాయక్ ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా మేనేజర్, జిల్లా సివిల్ సప్లై అధికారులతో కలిసి వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని లక్ష్మీ ఆగ్రోటెక్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ బియ్యం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు సకాలంలో పంపి ప్రభుత్వం ఇచ్చిన గడువుల్లోగా పంపాలని చేయాలని మిల్లర్లను ఆదేశించారు.

# శంకర్ గౌడ్ సేవలు అభినందనీయం



**వనపర్తి, సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్:** ప్రధానోపాధ్యాయుడిగా సాహిత్య, సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకుడిగా పలువ శంకర్ గౌడ్ సేవలు ప్రశంసనీయమని ప్రముఖ కవి, నాగర్ కర్నూల్ జిల్లా నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య అన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డ్ గ్రహీత పలువ శంకర్ గౌడ్ ను మంగళవారం ఆయన స్వగృహంలో నాగర్ కర్నూల్ జిల్లా నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలు ఉపాధ్యాయవృత్తిలో ఉంటూ అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దడమేగాక తన తీరిక సమయాన్ని సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల కోసం వినియోగించిన ఆదర్శమైన వ్యక్తి శంకర్ గౌడ్ అని పేర్కొన్నారు. బడి నిద్ర, అక్షర దీక్ష,విలువల మేళ,బాల్య వివాహాల నిషేధం, పుస్తక సేకరణ వంటి కార్యక్రమాలు ఆయనకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయని కొనియాడారు. శంకర్ గౌడ్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. ఈనాటి కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రతినిధులు సీనియర్ జర్నలిస్ట్ కందికొండ మోహన్ మద్దిలేటి, ఎదిరె కాశన్న, బైరోజు చంద్ర శేఖర్, కంటే నిరంజనయ్య,బండారు శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం



**అడ్డాకుల మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణల ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం బిల్లులను ఉభయ సభలు ఆమోదించడం చారిత్రాత్మకమని అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకుడు శ్రీహరి అన్నారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో బీసీ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలు 50% పరిమితి బీసీలకు మరణ శాసనంగా మారిన వైనాన్ని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285 ఏ ని సవరించి అసెంబ్లీ, మండలి లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తూ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని త్వరగా నిర్మించుకునేలా అవగాహన కల్పించాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**లింగాల, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా, నాణ్యతతో, ప్రభుత్వం రూపొందించిన నమూనాతో నిర్మించుకునేలా, ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని సందర్శింపజేసి అవగాహన కల్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలో జరుగుతున్న ఇందిరమ్మ నమూనా ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ప్రతి ఇల్లు ఎన్ని చదరపు అడుగుల్లో నిర్మాణం జరుగుతోందో, ఒక ఇల్లు పూర్తి చేయడానికి సగటున ఎన్ని రోజులు పడుతుందో అనేవి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నమూనా ఇల్లు మండలంలోని అన్ని లబ్ధిదారులు చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. తద్వారా లబ్ధిదారులు ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఇల్లు ఎలా ఉండాలో తెలుసుకొని నిర్మాణంలో నాణ్యతను నిర్ధారించుకోవచ్చని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి లబ్ధిదారు సమయానికి తన ఇల్లు అందుకునేలా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో చంద్ర శేఖర్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన మిషన్ భగీరథ ఈఈ దంపతులను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 30 వ వార్డుకి చెందిన మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయన భార్య హైమావతి దంపతులను ఇంటికి వెళ్లి శాలువతో సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులతో అందరితో కలిసి మెలిసి సంతోషంగా ఉండాలని ముచ్చటించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, పరంజ్యోతి నాగన్న యాదవ్, బండారు కృష్ణ, కంచ రవి, డేగ మహేశ్వర్ రెడ్డి, హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు,పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి పల్లకిసేవ



**వనపర్తి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో పురవీధుల గుండా వనపర్తి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బచ్చువెంకటేష్ ఆధ్వర్యంలో మంగళ వారం గణపతిపల్లకి సేవను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు, యువజన సంఘం నాయకులు, పల్లకిసేవలో పాల్గొని ప్రజలంతా సుఖసం తోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరూ అన్నపూర్ణ నిత్యఅన్నదానం సత్రంద్వారా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము, మహిళా అధ్యక్షురాలు పిన్నం వసంత, నరేందర్, మంజుల, ఉమా, భాగ్యలక్ష్మి, గోవిందు, కిషోర్, మహేష్, వెంకటేష్, భరత్, చిన్ను, ప్రశాంత్ ,ఆర్యవైశ్య సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల సందర్శన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మంగళవారం జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా కార్యదర్శి కన్నా శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, జిల్లా బజరంగ్ దళ్ నాయకుడు వడ్ల శ్రావణ్, జిల్లా గోరక్ష ప్రముఖ్ సందీప్, జిల్లా కోశాధికారి రవి గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన సిపిఓ భూపాల్ రెడ్డికి ఘనంగా సన్మానం

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా అభివృద్ధి నివేదికల్లో కీలక పాత్ర పోషించిన సిపిఓ సేవలకు ప్రశంసలు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని అన్నారు. విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసి ప్రజలకు సేవలందించే ప్రతి ఉద్యోగి కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) ద్యాప భూపాల్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాల్ రెడ్డి తన విధుల్లో చూపిన నిబద్ధత, నైపుణ్యం, క్రమశిక్షణ ప్రశంసనీయం అని అన్నారు. తాను గత సంవత్సరం నుండి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కాలంలో రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అనేక సమావేశాలు, జిల్లాలో నాలుగుసార్లు ముఖ్యమంత్రి పర్యటనలు జరిగాయని, వాటికి సంబంధించిన సమగ్ర అభివృద్ధి నివేదికలు సిద్ధం చేయడంలో భూపాల్ రెడ్డి సేవలు అమూల్యమని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆర్థిక, సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ కుల గణనలో ఆయన చూపిన కృషి ప్రత్యేకంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. 2 లక్షల 58 వేల సముదాయాలను సమగ్రంగా గణన చేసి సమయానికి నివేదికలు సమర్పించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ప్రతి స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రగతి నివేదికలను రూపొందించడంలో భూపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. అతని స్నేహపూర్వక వైఖరి, సిబ్బందితో సమన్వయం, క్రమశిక్షణతో పనులు పర్యవేక్షించే తీరు అందరికీ ఆదర్శమని కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, సిపిఓ సుజాత, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, డిఇఓ రమేష్ కుమార్, అధికారులు విజయ్ కుమార్, రామ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. అధికారులంతా భూపాల్ రెడ్డి సేవలను కొనియాడుతూ, ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. సన్మాన కార్యక్రమంలో చివరిగా పదవీ విరమణ పొందుతున్న భూపాల్ రెడ్డి మాట్లాడారు. తన మొత్తం ఉద్యోగ జీవితం ప్రజల అభ్యున్నతికే అంకితమైందని, అందరి సహకారం తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. తన సహచరులు, అధికారులు చూపిన సహకారం తన కెరీర్‌లో ప్రధాన బలం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ సర్కిల్ కార్యాలయాన్ని, మదనాపూర్ పోలీస్టేషన్ తనిఖీ చేసిన డిఐజి ఎల్ఎస్, చౌహాన్



**మదనపురం మేజర్ న్యూస్:** మంగళవారం రోజు వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా పరిధిలోని ఆత్మకూర్ సర్కిల్ కార్యాలయాన్ని, మదనాపూర్ పోలీస్టేషన్‌ను జోగులాంబ జోన్ -%ఎ××% డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్ తనిఖీ చేశారు. డిఐజి ముందుగా వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం డిఐజి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్టేషన్లను పరిసరాలను సందర్శించి వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్‌టీమ్, ఎస్‌హెచ్‌వో, మెన్ రెస్ట్‌రూమ్, లాక్ అప్‌రూమ్‌ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సిబ్బందితో డిఐజి మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్టేషన్ల నందు 5%ూ% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, ఆత్మకూర్ సిఐ శివకుమార్ ఆత్మకూరు ఎస్సై,నరేందర్, మదనాపూర్ ఎస్సై, శేఖర్ రెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.


## సిబిఐ విచారణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

### - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణలను ఆదేశించడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చేతులు కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయడం కోసం ముగ్గురు కలిసి కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు కాలేశ్వరం ప్రాజెక్టును మూసి వేయడంతో గోదావరి నీళ్లను ఆంధ్ర ప్రాంతానికి తరలించకపోవడానికి ఈ తతంగమంతా నడుస్తుందని వారన్నారు. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం వెంబడే ఉపసంహరించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు అనంతరము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు వినపత్రాన్ని అందజేశారు.అంతకుముందు స్థానిక మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్దకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి శ్రీనివాస్ గౌడ్ వెంకటేశ్వర్ రెడ్డి శేఖర్ రెడ్డి నరసింహా యాదవ్ బోయ లక్ష్మన్ వసంత్ గౌడ్ నారాయణరెడ్డివెంకటయ్య గౌడ్ వసంత్ గౌడు లక్ష్మణ్ మాజీ ఎంపిటిసిలు అసిరెడ్డి వెంకటయ్య నర్సిరెడ్డి గుడిగండ్ల తిరుపతయ్య మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ మంతన్గోడు ఆశప్ప సుదర్శన్ గౌడ్ చందాపూర్అశోక్ గౌడు జుట్లశంకర్ జుట్ల సాగర్ రఘు పూజారి కురుమయ్య సిద్దు శ్రవణ్ కుమార్ శివారెడ్డి వన్యకారి రాజు అశోక్ శ్రీధర్ భాష బాలప్ప తిరుమలేష్ గౌడ్ సిద్దు మనన్ కురువ భూత్పూర్ నరసింహులు తిరుమలేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భారత్




**పాలమూరు మేజర్‌న్యూస్:** పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ డిమాండ్ చేశారు.విద్యార్థుల పెండింగ్ సమస్యలు పరిస్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక న్యూ టౌన్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు విద్యార్థులతో కలసి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పెండింగ్ వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నుస్కాలర్షిప్లపై ఆధారపడ్డ విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ఫీజు రీయంబర్స్ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని, ఎస్సీ, ఎస్టీ,బీసీ, బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ని ఏర్పాటు చేయాలని, అద్దె భవనంలో కొనసాగుతున్నగురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, కేజీబీవీ పాఠశాలలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేయాలని, ఏ ఎన్ ఎం పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రశాంత్, శ్రీనాథ్,రమేష్, నాయకులు ఈశ్వర్, సాయి మణికంత, హేమలత ,జ్ఞాపిక, నవ్య పాల్గొన్నారు.

## కాళేశ్వరంపైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు నిరసనగా కేటి దొడ్డి మండలంలో బి,ఆర్,ఎస్ శ్రేణుల రాస్తారోకో



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బాస్ హనుమంతు నాయుడు ఆదేశానుసారం రాస్తారోకో నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా గాజుల కృష్ణరెడ్డి మాట్లాడుతూ బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్త కాదు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు, చేసిన చరిత్ర కెసిఆర్ ది అలాంటి వ్యక్తి పైన నింద ఆరోపణలు చేయడం బాధాకరం, అన్నారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని కేసీఆర్పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాలేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే కెసిఆర్ పై కుట్ర జరుగుతున్నది అన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే నిన్నటిదాకా సీబీఐపైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు ప్రజలకు తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం నక్క రవి, నరసింహులు, నత్తి రాజు, గువ్వలదిన్న, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ సెప్టెంబర్ 30వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమ తులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరే గింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభ లు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అను మతులు లేకుండా పై కార్యక్ర మాలు నిర్వహించిన నిర్వా హకులపై చట్టపరమైన చర్య లు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిం చేందుకు దారి తీసే సమావే శాలు, జన సమూహం చేయ డం పూర్తిగా నిషేధమని తెలి పారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విష యాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమో దు చేయబడతాయని తెలి పారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హు లవుతారని తెలిపారు. నిషే ధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించా లన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలన్నారు.

## ఎక్లాస్పూర్ అందరికీ ఆదర్శం కావాలి ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గణేష్ ఉత్సవా ల నిర్వహణలో నారాయణ పేట మండలంలోనీ ఏక్లాస్ పూర్ గ్రామం మిగతా అన్ని గ్రామాలకు ఆదర్శం కావాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామం మొత్తంలో ఒకే ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేసినందు న పేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వ ర్లు మంగళవారం గ్రామాన్ని సందర్శించి గణపతి దేవుని ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ కమిటీ పెద్దలను, యువకులను అభినందిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతి యుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించడానికి గ్రామ ప్రజలు తీసుకున్న నిర్ణయం విశేషంగా నిలిచింది అని, గ్రామం మొత్తానికి ఒకే ఒక్క గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా ఎక్లాస్ పూర్ గ్రామస్తు లు ఐక్యత, సోదరభావాన్ని చాటారని తెలిపారు. గ్రామస్తు లంతా ఈ నిర్ణయం శాంతి భద్రతల పరిరక్షణకు సామాజి క సమైక్యతకు ఎంతో దోహ దం చేస్తుందని తెలిపారు. ఒకే విగ్రహం ఏర్పాటుతో ఉత్సవా లు మరింత భక్తి శ్రద్ధతో సాంప్ర దాయ వాయిద్యాలతో నిర్వహించుకోవడం సమాజా నికి ఆదర్శప్రాయాన్ని అన్నా రు. గ్రామంలో యువత డిజే లు, అశ్లీల ప్రదర్శన నుంచి దూరంగా ఉండి, సాంప్రదాయ పద్ధతులలో కేవలం పిల్లల ఆటపాటలు సాంప్రదాయ నృత్యాలతో వినాయక నిమ జ్జనం చేయడం ఉత్సవ కమి టీ పెద్దలను యువకులను ఎస్ఐ అభినందించారు. మిగతా గ్రామాలు కూడా ఎక్లాస్పూర్ గ్రామాన్ని ఆద ర్శంగా తీసుకోని గణేష్ ఉత్స వాలను ఘనంగా నిర్వహిం చాలని ఎస్ఐ కోరారు.

## డాగ్ బాంబు స్క్వాడ్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



**మద్దూర్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మద్దూర్ మండల కేంద్రంలో మరియు రేణివట్ల, నిడ్చింత గ్రామాలలో బాంబు స్కాడ్ పోలీస్ బృందం, డాగ్ స్కార్డ్ పోలీసులు గణేష్ ఉత్సవాలలో మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని స్థానిక ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అట్టి సమాచారము ఇవ్వాలని లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం మాజీ ఎంపిపి అమ్మకోళ్ళ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటుతామని నారాయణపేట మాజీ ఎంపిపి అమ్మకొళ్ళ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం నారాయణపేట పార్టీ కార్యాలయంలో ఆయన మండల పార్టీ అధ్యక్షుడు వి.రాములు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలకే అన్ని రంగాల్లో విఫలం అయిందని అన్నారు.ఇంతవరకు నారాయణపేట నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన అభివృద్దే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక తట్ట బుట్ట మట్టి వేసి ఒక్క అబ్బివృద్ధి పనులు చేయలేదనీ విమర్శించారు.బి ఆర్ ఎస్ పాలనలోనే జిల్లా సాధించామని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని,కలెక్టరేట్ భవనం నిర్మించామని,కరెంటు సమస్య లు పరిష్కరించామని రోడ్లు వెడల్పులు చేసుకున్నామని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పచ్చి వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందనీ అన్నారు.ప్రజలు 20 నెలలకే విసిగి పోయారని రానున్న స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కు పట్టం కట్టడం ఖాయమని కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు పి.రాములు,భగవంతు,కుమ్మరి రాములు,జలాల్ పూర్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ ఎవం హారిత్ విద్యాలయ రేటింగ్ (ఎస్ఎచ్ఆర్వి) పై శిక్షణ



**దామరగిద్ద మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఏవం హారిత్ విద్యాలయ (ఎస్ఎచ్ఆర్వి) పై మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.పాఠశాలలో ఉన్నటువంటి తాగునీటి సదుపాయం, ఇంకుడు గుంత,కిచెన్ గార్డెన్ ,పచ్చదనం,టాయిలెట్స్,మరియు హ్యాండ్ వాష్ తదితర అంశాలను ఎస్ఎచ్ఆర్విఆప్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందులో వచ్చిన రేటింగ్ ను బట్టి జిల్లా స్థాయికి 08,రాష్ట్ర స్థాయికి 20, జాతీయ స్థాయికి 200 పాఠశాలలను ఎంపిక చేయటం జరుగుతుంది అని తెలియజేస్తూ రిజిస్ట్రేషన్ మరియు సర్వే వివరాలు ఎలా నమోదు చేయాలో రిసోర్స్ పర్సన్స్ వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ గడువు లోపల ప్రతి పాఠశాల రిజిస్ట్రేషన్ మరియు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా మరియు రాష్ట్రస్థాయికి మనం దామరగిద్ద మండలం నుండి అత్యధిక పాఠశాలలు ఎన్నిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, సురేష్, సత్యనారాయణ, జిహెచ్ఎం నాగిరెడ్డి, మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ ఉపాధ్యాయులు, సీఆర్పీ లు పాల్గొన్నారు.

## మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త యండి శంషాద్దీన్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్నీ గ్రామనాయకుల ద్వారా తెలుసుకున్న శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి మరణించిన కాంగ్రెస్ కార్యకర్త భార్య హసీనా బేగం, తమ్ముడు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి ఖాజామైనాద్దీన్ తో ఫోన్లో మాట్లాడి మీ కుటుంబానికి అండగా పార్టీ ఉంటుంది అని దైర్యంగా ఉండి కుటుంబాన్ని చూసుకోవాలిఅని మోనోధైర్యాన్ని కలిపించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ యం పి పి మహదేవన్ గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ వడ్డె కృష్ణ,అబ్దుల్ కరీం, మహేందర్ రెడ్డి,చంద్ పాషా, చికెన్ వెంకటన్న వడ్డె బాల స్వామి, ప్రవీణ్, గ్రామ యూత్ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్,అంజి, మైముద్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల గుట్ట ఒకటవ అంగన్వాడీ సెంటర్లో పోషక వారోత్సవాలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్ల గుట్ట ఒకటవ అంగన్వాడీ సెంటర్ లో పోషక వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుపర్వైజర్ జ్యోతి మాట్లాడుతు. స్త్రీలు గర్భవతిగ ఉన్నప్పుడు సరైన పోషక ఆహారం తీసుకోవాలి ముఖ్యంగ పీచు పదార్థాలు, పాలు, పప్పులు, తృనధన్యలు, పండ్లు వాటివి తినాలి అన్నారు అలాగే తగినంత నీరు తగలి మరియు ఏడు నెలలు దాటిన పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం గురించి మరియు పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ రామచంద్రమ్మ, ఆయమ్మ ఉమాబాయ్, ఆశవర్కర్లు, గర్భవతులు, బాలింతలు ప్రీ స్కూల్ చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు"40,193"



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణలో రానున్న స్థానిక సమరం నేపథ్యంలో నవాబుపేట మండలంలోని 42 గ్రామపంచాయతీల తుది ఓటరు జాబితాను మంగళవారం ఎంపీడీఓ జయరాం నాయక్ విడుదల చేశారు. మండల పరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో తుది జాబితాను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 354వార్డులు ఉన్నాయని,మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 40,193మంది ఉండగా అందులో పురుషులు20,221,స్త్రీలు19,972మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవింద్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది హరీశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 108 వాహన సేవల ప్రదాత వాసవి రెడ్డి మాజీ ఎంపీపీ బండ పర్వతాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు 108 వైద్య సేవలు అందించిన ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు, తెలకపల్లి ప్రధాన కూడలిలో మంగళవారం ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మాజీ ముఖ్యమంత్రి అమలు చేసిన ఆరోగ్యశ్రీ, 200 రూపాయల పింఛన్ల పెంపు తదితర పథకాలు వివరించి కొనియాడారు, మండల కాంగ్రెస్ నాయకులు మాజీఎంపీపీ బండ పర్వతాలు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్ బుచ్చిరెడ్డి గుగ్గిల ప్రకాష్ సింహం కాంగ్రెస్ మహిళా నాయకురాలు మామిళ్ల పెల్లి శారద మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మిఆనంద్ ఏం రాజు కిరణ్ మల్లేష్ గౌడ్ అనిల్ ఫరీద్ మైకేల్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్



**లింగాల, మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్ యూనియన్ జిల్లా మహాసభలు ఈ నెల 11జరుగే జయప్రదం చేయాలని ఆశా వర్కర్లను సిఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎంశంకర్ నాయక్ కోరారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలో ఆశావర్కర్ల యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు అనేక సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఆరోగ్య శాఖకు అనుసంధానంగా ఉంటూ పని చేస్తున్నారని తెలిపారు. సర్వీసు చేస్తున్న ఆశావర్కర్లను గౌరవ వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. ఆశలకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామన్న హామీని ప్రభుత్వం అమలు చేయకపోతే రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా లింగాల మండల పిహెచ్సి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా భాగ్యశ్రీ, కార్యదర్శిగా ఇందిరమ్మ, కోశాధికారి జ్యోతి, సహాయ కార్యదర్శి హరిత, ఉపాధ్యక్షురాలు సక్కుబాయి, కమిటీ సభ్యులు ప్రమీల తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరంపైన కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా

### కొత్తకోట మండల కేంద్రంలో నిరసన చేపట్టిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై నిరసనగా కొత్తకోట పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి,కాంగ్రెస్, చంద్రబాబు నాయుడు కుమ్మక్కై తెలంగాణ నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి గోదావరి జలాలు ఏపీ వాడుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు, కాళేశ్వరంను పెండింగ్ పెట్టి గోదావరి జలాలు తరలించుకు పోయేందుకు ప్లాన్ చేస్తున్నారు. కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.బురద జల్లుతున్నారు. తెలంగాణ సమాజం కేసీఆర్ వెంట ఉంటుంది. నిపుణులు, రిపేర్ చేయొచ్చు అని చెప్పిన కాంట్రాక్టర్ రిపేర్ చేస్తామని చెప్పిన కూడా రెండేళ్లుగా కావాలనే పెండింగ్ లో పెట్టారు. మరోవైపు గోదావరి కావేరి లింక్ పేరిట గోదావరి జలాలను తమిళనాడుకు తన్నుకు పోయేందుకు మోదీకుట్ర చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు అంత గమనిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ఈ కార్యక్రమంలో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసింది...లక్షల ఎకరాలకు సాగునీరు అందించి కరువు లేకుండా చేసింది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సి.ఎం.పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్.పి

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మూసాపేట మండలం వేముల గ్రామంలో ఎస్. జి.డి.ఫార్మా – కోజెంట్ టెక్నాలజీ రెండవ యూనిట్‌ను సెప్టెంబర్ 3న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకితో కలిసి పరిశీలించారు. హెలిపాడ్ ఏర్పాట్లు, మీటింగ్ ఏర్పాట్లు,



సౌండ్ సిస్టం ఏర్పాట్లు ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని,అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం సిద్ధంగా ఉంచాలని సూచించారు. హెలిపాడ్ ఏర్పాట్లు పై ఆర్%ఆ%బి అధికారులను సూచనలు చేశారు. ఎస్.పి.బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, డి.ఎస్.పి. వెంకటేశ్వర్లు, ఆర్.డి. ఓ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల గంగాధర్ తిలక్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆకట్టుకున్న భజన పోటీలు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బాలగంగాధర్ తిలక్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి భజన పోటీలు నిర్వహించారు. 23 పైగా భజన బృందాలు ఈ పోటీలో పాల్గొన్నాయి. కురుమూర్తి గ్రామానికి చెందిన భజన బృందం విజేతగా నిలువగా రెండో బహుమతి జక్కన్న పల్లె గ్రామానికి చెందిన బృందం మూడవ బహుమతి చౌదర్పల్లి గ్రామానికి చెందిన భజన బృందం నాలుగవ బహుమతి పిన్నంచర్ల గ్రామానికి చెందిన భజన బృందం ఐదవ బహుమతి దుప్పల్లి గ్రామానికి చెందిన భజన బృందాలు అందుకున్నాయి. భజన బృందాలకు జడ్జీలుగా శ్రీరాములు, గౌరయ్య స్వామి వ్యవహరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శంకరయ్య, నంబిరాజు,దశరథ్, కుర్వ రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి తెలుగు ప్రజలహృదయాల్లో సంతకం చేసిన మహనీయులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమానికి మారుపేరు రాజశేఖర్ రెడ్డి అని ప్రజాసంక్షేమ ధ్యేయంగా పనిచేసిన వైయస్ ఉచిత వైద్యం, ఆరోగ్యశ్రీ, 104,108 సేవలను అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.

## ఘనంగా వైఎస్ ఆర్ జయంతి వేడుకలు



**నాగర్‌కర్నూల్,మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్, కోటయ్య, భార్గవిలు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పథకాలు ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, సునీంద్ర, నిజాం, జిక్కి రాజులతో పాటు కాంగ్రెస్ నాయకులు కృష్ణా రెడ్డి మిడిదొడ్డి సురేష్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకార్పాములలో వైయస్సార్‌కు ఘన నివాళి.



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దకార్పాముల గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి దొండా శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు బీరం సుదర్శన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, పెద్దకొత్తపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల నాగబాబు, కాసిం, దిలీప్ రెడ్డి, కల్వకోల్ భాస్కర్, అగ్రస్వామి, పరమేష్, ఎండి నిరంజన్, నరేష్, సాయిలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో దివంగత వైఎస్ఆర్ వర్ధంతి - పాల్గొన్న టీజీఎంఎఫ్సీ చైర్మన్ కొత్వాల్ తదితరులు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగత మహానేత వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, సీజే బెనహర్, గోపాల్ యాదవ్, రాజేందర్ రెడ్డి, లింగంనాయక్, గంజి అంజనేయులు, అజ్మత్‌అలీ, అవేజ్, పీర్ సాదిక్, షాఫైనల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ అధ్యక్షుడు రామచంద్రయ్య, ఉమామహేశ్వర దేవస్థానం డైరెక్టర్ లక్ష్మయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతయ్య గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడమోని భాస్కర్, మండల ఇన్‌ఛార్జి శేఖర్ గౌడ్, మాజీ ఎంపిటిసి పాతుకుల రామచంద్రయ్య, అచ్యుతా రెడ్డి రైతులు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పరిపాలన చరిత్ర మరచిపొద్దు

### వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టిపిసిసి మెంబర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, వై యస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్నికి టిపిసిసి రాష్ట్ర నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసమే బతికినవాడు. ప్రగతి కోసమే జీవించిన నాయకుడు. చరిత్ర మర్చిపోలేని పేరు. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు వైయస్ఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప,భాస్కర్ యాదవ్,సురేష్,పులిపాటి వెంకటేష్,ధరూర్ రవి,ఖలీం,మాల శ్రీనివాసులు,మ్యదం రామకృష్ణ, కృష్ణయ్య గౌడ్, తిమోతి,తూం కృష్ణయ్య గౌడ్,రాము యాదవ్,కౌసర్ బేగ్, నాగరాజు ,కీఫాయిత్, కుమ్మరి నారాయణ, మేస్త్రీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## వైఎస్సార్ సేవలు ఎనలేనివి : దుష్యంత్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు ఎనలేనివని మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి అన్నారు.మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని గురుకుంట నందు,ఆయన కాస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమం కోసం, అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని, 104,108 అత్యవసర వైద్యసేవలను, ఆరోగ్యశ్రీ,విద్యార్థులకు ఫీజు రాయితీ, ఇందిర జలప్రభ, వంటి కార్యక్రమాలు వైయస్సార్ ఘనతేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హరలింగం,మైసమ్మ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,నీలకంఠ,ఆనంద్,సత్యం,నరసింహులు,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఐజ మండల రైతు సోదరులు సబ్సిడీ కింద పనిముట్లకు దరఖాస్తు చేసుకోండి

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలోని రైతులు ప్రభుత్వము అందించే సబ్సిడీ యంత్రాలకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ లోకరాజు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరంకు సంబంధించిన సబ్సిడీ యంత్రాలను తీసుకోవాలని కోరారు. రైతులు ఈ కింద కనబరిచిన వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. వారు తెలిపిన వాటిలో బండ్ ఫార్మర్ ఒకటి, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ రెండు, పవర్ ఫీడర్ రెండు, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ రెండు, స్ట్రో బెలేర్ 3 ఉన్నవి ఆయా సబ్సిడీల ప్రకారం ఆయా కేటగిరీల ప్రకారం అందించబడును పూర్తి వివరాలకు వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## గ్రామ పంచాయితీ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ కై జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్




**దరూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ విగ్రహం ముందు పోస్టర్ విడుదల చేయడం జరిగింది. గ్రామపంచాయతీ వర్కస్ కార్మికులు రెక్కలు తప్ప ఆస్తులు లేని కార్మికులు అనేక సంవత్సరాల నుండి ప్రజల ఆరోగ్యం కోసం కార్మికుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తున్నాం సఫాయి కార్మికులు దేవుళ్ళు అని దండం పెట్టి శాలువా శాలువాలు కప్పి సన్మానాలు వేసి మన భవిష్యత్తును విమర్శించారు. స్వాతంత్రం భారతదేశానికి 78 సంవత్సరాలు నిండిన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26న తీర్పు ఇచ్చిన నేటికి మన జిపి మున్సిపల్ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది సమాన పనికి సమాన వేతనం 26000 ప్రకటి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో వెంకటేష్, అశోక్, బీసన్న, రమేష్,పరశురాముడు, గోవిందు, నాగరాజు, భీమేష్, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధానోపాధ్యాయుడికి ఘన వీడ్కోలు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మల్దకల్ మండలంలోని నేతివానిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులుగా పని చేసి బదిలీపై ఉప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. బదిలీపై వెళ్ళిన వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలపై గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాపరంగా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఎల్లవేళలా తమ వంతు కర్తవ్యంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. వృత్తి రీత్యా బదిలీలు సర్వ సాధారణమని పాఠశాలలో చేసిన సేవలు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం సత్యమ్మ, అంగన్ వాడీ టీచర్ బాలమణి,గ్రామ మాజీ సర్పంచ్ హనుమంతు,శేషన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ యువ నాయకులు తిమ్మప్ప,తిమ్మన్న, కిష్టన్న, హనుమంతు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో హైమస్ట్ బల్బులు ప్రారంభం జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో రైతు బజార్ లో హైమస్ట్ బల్బులను కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి నిధుల నుంచి ఈ బల్బులను మంజూరయ్యావని తెలిపారు. స్థానిక బస్టాండ్ ముందు రైతు బజార్లో చాలా సంవత్సరాల నుండి చీకటిగా ఉండటంతో ఇక్కడ వేయడం ద్వారా చిరు కూరగాయల వ్యాపారులకు వెలుగు ఉండడం ద్వారా ఎక్కువ సమయం అయిన ఇక్కడ ఉండి వారు తీసుకువచ్చిన కూరగాయలను అమ్ముకపోవచ్చని అనే భావనతో ఉంటుందని భావించి ఈ యొక్క బల్బులను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 6వ తేదీన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్‌ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**





**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఈనెల 6వ తేదీన లబ్ధిదారులకు డబల్‌బెడ్‌రూమ్‌ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలని జిల్లాకలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని తనచాంబర్‌లో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి డబుల్‌బెడ్‌రూమ్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ (శనివారం) రోజున రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేయుచున్నందున, అన్ని హంగులతో ఏర్పాట్లను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బ్లాక్ లో నీరు, విద్యుత్తు సదుపాయాలతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టి గృహాలను తోరణాలతో అందంగా అలంకరించాలన్నారు. పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులును చేపట్టాలని, అన్ని గృహాలకు కలరింగ్ పనులు పూర్తిచేయాలన్నారు. మంత్రి వచ్చే మార్గంలో రోడ్లకు మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు. 85 కోట్లతో పరమాల శివారులో నిర్మించిన 1275 గృహాలలో 715 గృహాలను పూర్తిచేసి, ఎంపికైన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదగా పట్టాలను అందించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమానికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను కూడా ఆహ్వానించాలని సూచించారు. సమావేశానంతరం క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను శాసనసభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. హెచ్3 బ్లాక్‌లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరిసరాల వద్ద జెసిబి లతో శుభ్రం చేయించి అందంగా తీర్చి దిద్దాలన్నారు. సభాస్థలితో పాటు పార్కింగ్, భోజనాల ఏర్పాట్లకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్డిఓ అలివేలు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాస్ రెడ్డి, డి ఈ తిరుపతిరావు పంచాయతీరాజ్ ఎస్.ఈ. దామోదర్ డి లక్ష్మన్న, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ వడ్ల కుంభకోణంపై చర్యలు తీసుకోవాలి

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు**

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో సీఎంఆర్ వడ్ల నాణ్యమైన బియ్యాన్ని పేదలకు అందే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లపై పీడియాక్ట్ కింద కేసు నమోదు చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కు సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో మిల్లర్లు సీఎంఆర్ వడ్లను అక్రమంగా విక్రయించుకుంటూ నాణ్యమైన బియ్యం పేదలకు అందకుండా ఆయా మిల్లర్లు యదేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారని,పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. కొందరు సివిల్ సప్లై అధికారులు కూడా మిల్లర్లతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతూ అక్రమంగా వడ్లను,బియ్యాన్ని తరలిస్తున్న మిల్లర్లపై వెంటనే చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలన్నారు. పేదలకు అందాల్సిన పిడిఎస్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తూ వడ్లను యదేచ్ఛగా అమ్మడమే కాక బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పకుండా నాణ్యతలేని పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూన్న ఏమాత్రం దీనిపై సివిల్ సప్లై అధికారులు దృష్టి పెట్టడం లేదన్నారు. జిల్లాలో అనేక మంది మిల్లర్లు బ్లాక్ లిస్టులో ఉన్న తరుణంలో అదే మిల్లులకు రాజకీయ అండదండలతో సీఎంఆర్ వడ్లను ఏరకంగా కేటాయిస్తారని, గత సంవత్సరం బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వకపోగా అదే మిల్లులకు మళ్ళీ సీఎంఆర్ వడ్లను కేటాయించడం వెనుక భారీ కుంభకోణం ఉందని అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిపేదలకు అందాల్సిన బియ్యాన్ని అందనీయకుండా మిల్లర్లు వ్యవహరిస్తున్నారని అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మిల్లర్ల యొక్క అవినీతి కుంభకోణంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. అక్రమంగా బియ్యాన్ని దోచుకుంటూ మరియు పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్న మిల్లర్లపై పిడి యాక్ట్ నమోదు చేసి ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, గద్వాల మండల నాయకులు శ్రీనివాస్ యాదవ్, రామాంజి, ధరూర్ మండల ఉపాధ్యక్షులు అదవి ఆంజనేయులు మునేప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు తెలంగాణ నూతన కార్యవర్గం ఎన్నిక




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా పిఆర్టియు తెలంగాణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సాయి రెడ్డి లు తెలిపారు. ఈ కార్యవర్గానికి పరిశీలకులుగా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కన్వీనర్లు, హాజరైనారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉపాధ్యాయ సమస్యల పైన రాజీలేని పోరాటం చేస్తూ ఈ మధ్యలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పించిన ఘనత పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి అను నిత్యం అధికారుల వెంట ఉండి ఇప్పించడం జరిగిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సుమారుగా 108 మంది ఎస్జిటి ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్‌గా, ఎనిమిది మంది స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి లభించింది అన్నారు. జిల్లాలో ప్రైమరీ పాఠశాలలను బలోపితం చేయాల్సిన అవసరం ఉందని శివరామకృష్ణ అన్నారు జిల్లా అధ్యక్షులు గా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్. సాయి రెడ్డిలు తిరిగి రెండో సారి ఎన్నికైనారు. ఈ సమావేశంలో జిల్లాలోని పిఆర్టి తెలంగాణ నాయకులు జైపాల్ రెడ్డి, అశోక్, శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా ఐడీఓసీ సమావేశం హాల్ నందు విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పదవ తరగతి-2025 ఫలితాలలో రాష్ట్రంలో 32వ స్థానంలో నుండి 26వ స్థానానికి చేరుకుని 10.36% వృద్ధితో మంచి ఫలితాలు సాధించిందని తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన అధికారులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ, ఈసారి మరింత నాణ్యమైన విద్య ను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో భోజనం వడ్డించే ముందు మెస్ కమిటీ సభ్యులు సంతకలు తీసుకోవాలని,అలాగే సభ్యుల జాబితాను వంటగదిలో ప్రదర్శించాలని ఆదేశించారు.అన్ని పాఠశాలల్లో ఆహార నిల్వ రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి నెలా పాఠశాలల హాజరు,బోధన నాణ్యత,విద్యార్థుల అభివృద్ధి పై సమగ్ర సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎస్సీ సంక్షేమశాఖ అధికారి నుషిత,బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా,అన్ని మండలాల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలి : ఎంఈఓ




**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ సూచించారు. మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టీస్ టెస్టులను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పక్కా ప్రణాళితో ప్రతి చాప్టర్లో ఉన్న క్లిష్ట సమస్యలను ఇప్పటినుంచి అలవాటు చేసుకోవాలన్ని పలు సూచనలు, సలహాలు సూచించారు. ముఖ్యంగా పరీక్షలంటే విద్యార్థులు భయం వీడి సమయాన్ని వృధా చేసుకోకుండా ప్రతి చాప్టర్ పై దృష్టి సారిస్తే ఎలాంటి పరీక్షల్లో నైనా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అదేవిధంగా సెప్టెంబరు ఒకటి నుంచి 20 వరకు నిర్వహించే చాప్టర్ వైస్ ప్రాక్టీస్ టెస్టులను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని విజయవంతం చేయాలని కోరారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నది జలాలను ఆంధ్రప్రదేశ్ తరలించేందుకే రేవంత్ రెడ్డి కుట్ర

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కాళేశ్వరం ప్రాజె క్టును శాశ్వ తంగా మూసేసి నది జలాలను ఆంధ్ర ప్రదేశ్ తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్రయని బిఆర్ఎస్‌పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియ జెప్పాల న్నారు. నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని దీనికి జవాబు చెప్పాలన్నారు. కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. కెసిఆర్ పుణ్యాన దాదాపు పాలమూరు ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తి అయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలను టెండర్లు పిలిచి తొందరగా నీళ్లు ఇవ్వాలన్నారు. తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డియని తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లలేదని తెలంగాణ నినాదం చేయని వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసీఆర్ పై పుట్నాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలోనే పల్లెల అభివృద్ధి

### - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** తెలంగాణలో ప్రజా పాలనలో పల్లెలు అభివృద్ధి చెందేందుకు అధిక నిధులు కేటాయి స్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.మంగళవారం తన సొంత గ్రామమైన ధమగ్నాపూర్ లో 84 లక్షల నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ ప్రజాపాలనకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామాలలో మౌలిక వసతులకు గాను అధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తున్నామన్నారు. అభివృద్ధిలో భాగంగానే గ్రామంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, బస్టాండ్, అంగ న్వాడి కేంద్రాల నిర్మాణానికి గాను ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, అప్పంపల్లి విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు ఏ మధుసూదన్ రెడ్డి, అనిల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రామన్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూండా మనోహర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ మిత్రుడు, సన్నిహితుడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు గుండా మనోహర్ తండ్రిగారైన గుండా విఠల్ రావు అనారోగ్యంతో గత నెల 26 వ తేదిన స్వర్గస్తులైనారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మహబూబ్‌నగర్ పట్టణంలోని శ్రీనివాసకాలనీలో ఉన్న గుండా మనోహర్ నివాసానికి వెళ్ళి గుండా విఠల్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండా మనోహర్‌కు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం ఇచ్చారు. కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే చాలా సమయం గడిపారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# కల్వకుంట్ల ఇంట్లో... కమిషన్ల పంచాయితీ

- కవిత వాట ముట్టనందుకే
- రోడ్డెక్కి గట్టిగ నిలదీసింది
- ఇజ్జత్ కోసం సస్పెండ్ చేశారు
- సిబిఐ అంటే భయమెందుకు
- ధర్నాలు చేయడం కాదు క్లీన్ చిట్ కోసం మోదీ వద్ద పైరవీలు చేసుకోండి
- బీఆర్ఎస్ నేతలతీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్





**మహబూబ్‌నగర్ (జడ్చర్ల, రూరల్) మేజర్‌న్యూస్:** తనకు రావాల్సిన కమీషన్లు రాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రోడ్డు ఎక్కుతుం టే, సీబీఐ ఎంక్వైరీ జరిగితే తమ నాయకుడు చేసిన తప్పులు బయటప డతాయని బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విమర్శిం చారు. కాళేశ్వరం అవినీతి పంచాయితీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతల ఇంటి పంచాయితీగా మారిందని ఎద్దేవా చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక టీఎంసీ సామర్థ్యం పెంచే పేరుతో ఉన్న నిధులన్నీ అక్కడికే తరలించే సారని, ఇది తప్పని ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నాయ కులు అప్పుడే ధర్నా చేసి ఉంటే 32 వేల కోట్లతోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. వైయస్సార్ వర్ధంతి సంద ర్భంగా మంగళవారం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించిన అనంతరం అనిరు ధ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కా ళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీ తి పై జస్టిస్ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం విచా రణను సీబీఐకి అప్పగించారని ప్రస్తా వించారు. అయితే జరిగిన అవినీతి ని నిగ్గు తేల్చాలని సీబీఐ విచారణకు ఆదేశిస్తే తమకమీషన్ల భాగోతం బ యటపడుతుందని బీఆర్ఎస్ నేత లు సీబీఐ విచారణ వద్దంటూ ఎమ్మా ర్వో కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విషయాలను గురించి బాగా ఆ లోచిస్తున్నారని చెప్పారు. కమీషన్ల కోసమే మేము ధర్నా చేస్తామనే రీతి లో బీఆర్ఎస్ నేతల తీరు ఉందని దుయ్యబట్టారు. ఈ కమీషన్ల కోసమే ఎమ్మెల్సీ కవిత ఈరోజున రోడ్డు మీది కి వచ్చిందని వ్యాఖ్యానించారు. కమీ షన్లలో కవిత కు కూడా వాటాలివ్వా లని కూడా మీరు ధర్నాలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించా రు. ఇంటిలో ఆస్తి పంపకాలు సరిగా జరగకపోతే ఇంట్లోనే కొట్లాడుకుంటా రని, అప్పటికీ వాటాలు సరిగా తేలక పోతే ఆ తర్వాత రోడ్డు మీదకు వస్తా రని ప్రస్తుతం బీఆర్ఎస్‌లో అలాంటి పరిస్థితే ఉందని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం అవినీతిలో కవిత కు కూడ వాటా వచ్చి ఉంటే ఆమె బయటకు వచ్చి ఉండే ది కాదని పేర్కొన్నారు. కాళే శ్వరంలో ఖచ్చితంగా తప్పు జరిందన్నారు. ఉమ్మడి పాల మూరు మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆరోజు పాల మూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగే షన్‌కు కాకుండా, కాళేశ్వ రంకి ఒక టీఎంసీ పెంచా రనీ, అప్పుడు మీరు ఎందుకు ధర్నా చేయలేదని ప్రశ్నించా రు. ఆరోజున ధర్నా చేసి ఉంటే కాళేశ్వరానికి ఒక టీఎంసీ పెంచకుండా పాల మూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌కు కేవలం 32 వేల కోట్ల నిధులు ఇచ్చి ఉం టే ఈరోజు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయ్యేదనీ అభిప్రాయప డ్డారు. ఉదండాపూర్ బాధితులంతా రోడ్డు మీదకు వచ్చారని అప్పుడు ధర్నా ఎందుకు చేయలేదని నిలదీసారు. ఉదండాపూర్ నిర్వాసితులు ముఖ్యమంత్రిని కలవా లని వెళ్తుంటే వారిని అరెస్ట్ చేసారని అప్పుడు ఎందుకు ధర్నా చేయలేదని ఇప్పుడు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ పెట్టారని ధర్నా చేయడం సిగ్గు చేటని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. సీబీఐ అనేది దేశంలోనే ప్రతిష్టాత్మకమైన దర్యాప్తు సంస్థ అనివారు విచారణ చేసి అవినీతి జరగకుంటే, అవినీతి జరగలేదని నివేదిక ఇస్తారని, అప్పు డు మేము తప్పు చేయలేదని బీఆర్ ఎస్ నేతలు ప్రజల వద్దకు వెళ్లవచ్చు నని చెప్పారు. కానీ కాళేశ్వరంలో అవినీతి జరిగింది కాబట్టే సీబీఐ విచారణే వద్దని వారు ధర్నాలు చే స్తున్నారని విమర్శించారు. బీఆ ర్ ఎస్ నేతలు రాష్ట్రంలో ఉన్న ఎని మిది మంది బీజేపీ ఎంపీలను పట్టు కొని మోదీ వద్దకు వెళ్లి తమకు క్లీన్ చిట్ కోసం పైరవీలు చేసుకోండి తప్ప ఇలా రోడ్ల మీదికి వచ్చి కూర్చోవద్దని అనిరుధ్ రెడ్డి హితవు చెప్పారు. కా గ ఉమ్మడి రాష్ట్రం విడిపోయినా కూ డ దివంగతనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను, ఆయన ప్రవేశ పెట్టిన పథకాలను ఇప్పటికీ ఇరు రా ష్ట్రాల ప్రజలు గుర్తుంచుకున్నారని కితాబిచ్చారు. వైయస్సార్కు ఆయన ఘన నివాళులు అర్పించారు.

## కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలు : బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహ జ్వాల



**కోస్గి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వరప్రదాయిని కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాలమేరకు కోస్గిశివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్‌శ్రేణులు నిరసన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయలని చూస్తోందని అన్నారు. రోడ్డుపై బైఠాయించి న బీఆర్ఎస్ నాయకులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషకు తరలించారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శాసం రామకృష్ణ,వెంకట్ నర్సింలు, నగేష్ సాయిలు, నరేందర్ రెడ్డి, కోనేరు సాయప్ప, నిరంజన్ రెడ్డి, రుద్రప్ప, బెజ్జు నీలప్ప, నర్సింలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం వైఫల్యం

### - యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రం లో యూరియా కోసం మంగళవారం ఉదయం రైతులు రోడ్డుపై ధర్నాకు దిగారు రైతులు పడే భాధలు వర్ణ తీతం గత కొన్ని రోజుల నుండి యూరి యా కోసం రైతులు ప్రైవేట్ పర్టీ లైజార్ దుకాణాలు చుట్టూ అగ్రోస్ సెంటర్ల చుట్టూ తిరిగి తిరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడిన కనీసం ప్రభుత్వం కానీ స్థానిక వ్యవసాయ అధికారులు కానీ రైతులకు సరిపడ యూరియా తెపించడంలో పూర్తిగా విఫలమైందని రైతులు వాపోతున్నారు వచ్చిన కొంత యూరియలో ఒకో రైతుకు కేవలం ఒక బస్తా రెండు బస్తలతో ఇచ్చి చేతులేతేస్తున్నారు దీంతో రైతులు తమ చేతికొచ్చిన పంటను కపాడుకోలేని దుస్థితి వచ్చిందని రైతులు అగ్రం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియాను అందజేయాలని రైతులు కోరుతున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757